रजिस्ट्री सं डी २२१
Registered No. D. 221
రిజిస్ట్రీ సంఖ్య డి. 221

Price Rs. 5.00 Paise.
మూల్యము రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण

## EXTRAORDINARY

అసాధారణ

भाग XVI अनुभाग I

Part XVI Section I

భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित

PUBLISHED BY AUTHORITY

ప్రాధికారముద్వారా ప్రచురింపబడినది



| | | | | | |
|---|---|---|---|---|---|
| सं ३ | नई दिल्ली | बुधवार | १४ अगस्त, १९९१ | २३ श्रवन, १९१३ शका | खंड ६ |
| No. 3 | New Delhi | Wednesday | 14th August 1991 | 23 Sravan 1913 saka | Vol. 6 |
| సంఖ్య 3 | న్యూఢిల్లీ | బుధవారము | 14 ఆగష్టు 1991 | 23 శ్రావణ, 1913 శక | సంపుటము 6 |



## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

New Delhi, 17th April, 1990/27 Chaitra 1912 Saka

The Translations in Telugu of the following, namely :-

(1) The Telegraph Wires (unlawful possession) Act, 1950 (Act 74 of 1950), (2) The Indian Easements Act, 1882 (Act 5 of 1882), (3) The Consumer Protection Act, 1986 (Act 68 of 1986) and (4) The Limitation Act, 1963 (Act 36

of 1963) are hereby published under the authority of the president and shall be deemed to be the authoritative T
thereof in Telugu under clause (a) of section 2 of the Authoritative Texts (Central laws) Act, 1973 (Act 50 of 19

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ, 17 ఏప్రియల్, 1990/27 చైత్ర 1912 శక :

ఈ క్రింది చట్టములు, అనగా :-

(1) ది టెలిగ్రాఫ్ వైర్స్ (అన్ లాఫుల్ పొజెషన్) యాక్టు, 1950 (1950 లోని 74వ చట్టము), (2) ది ఇండె
ఈజ్‌మెంట్స్ యాక్టు, 1882 (1882 లోని 5వ చట్టము), (3) ది కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్టు 1986 (1986
68వ చట్టము) మరియు (4) ది లిమిటెషన్ యాక్టు, 1963 (1963 లోని 36వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదము
రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందు మూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధి
పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదము లోని ఖండము
క్రింద ప్రాధికృత తెలుగు పాఠము లైనట్లు భావించవలెను.

B

# భారత అనుభోగహక్కుల చట్టము, 1882.

(1882 లోని 5వ చట్టము)

(17 ఫిబ్రవరి, 1882)

అనుభోగ హక్కులకు, లైసెన్సులకు సంబంధించిన శాసనమును వివరించి, సవరించుటకైన చట్టము.

అనుభోగ హక్కులకు, లైసెన్సులకు సంబంధించిన శాసనమును వివరించి, సవరించుట ఉపయుక్తమైనందున, ఇందుమూలముగా ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:- ప్రస్తావన.

## ప్రారంభిక.

1. ఈ చట్టమును భారత అనుభోగ హక్కుల చట్టము, 1882 అని పేర్కొన వచ్చును. సంగ్రహనామము.

ఇది మదరాసు గవర్నరు ఇన్ కౌన్సిలుచే మరియు మధ్యపరగణాల మరియు కూర్గు ఛీఫ్ కమీషనర్లచే పరిపాలింపబడుచున్న రాజ్యక్షేత్రములకు వర్తించును. స్థానిక వర్తింపు.

ఇది 1882 జూలై మొదటి దినమున అమలులోనికి వచ్చును. ప్రారంభము.

2. ఇందులోనున్నదేదియు, ఇందుమూలముగ అభివ్యక్తముగా రద్దుచేయబడని ఏ శాసనమునకైనను భంగము కలిగించునదిగా, లేక వ్యావృత్తులు.

(ఏ) ప్రకృతిసిద్ధ మార్గములలో ప్రవహించు నదుల మరియు జలధారల లోని ప్రకృతిసిద్ధ సరస్సుల మరియు కొలనుల లోని నీటిని, లేక నీటిపారుదలకొరకు ప్రభుత్వ ఖర్చుపై నిర్మింపబడిన ఏదేని కాలువ లేదా ఇతర నిర్మాణములో లేదా దాని ద్వారా ప్రవహించు, నిల్వచేయబడిన, ఆపియుంచబడిన లేదా పంపిణీ చేయబడిన నీటిని నిల్వచేయుటను, ఆపియుంచుటను మరియు పంపిణీచేయుటను క్రమబద్ధము చేయుటకు ప్రభుత్వమునకు గల ఏదేని హక్కు యొక్క,

(బీ) స్థిరాస్తిలో లేక స్థిరాస్తిపై ప్రభుత్వము, జనసామాన్యము లేక ఏ వ్యక్తియైనను ఇతర స్థిరాస్తితో నిమిత్తములేకుండ కలిగియున్న (లైసెన్సు కానట్టి) ఆచారగతమైన లేక ఇతరమైన ఏదేని హక్కు యొక్క, లేక

(సీ) ఈ చట్టము అమలులోనికి వచ్చుటకు పూర్వము, ఆర్జింపబడినట్టి ఏదేని హక్కు, లేక ఏర్పడిన సంబంధము నుండి ఉత్పన్నమైనట్టి ఏదేని హక్కు యొక్క,

ప్రభావమును తగ్గించునదిగా భావించరాదు.

3. ఏ చట్టములోగాని, వినియమములో గాని భారత కాలపరిమితి చట్టము, 1877 యొక్క 26వ మరియు 27వ పరిచ్ఛేదములను, లేక 1871 లోని 9వ చట్టము యొక్క 27వ మరియు 28వ పరిచ్ఛేదములను గూర్చిన అన్ని నిర్దేశములను ఈ చట్టము వర్తించు రాజ్యక్షేత్రములలో, ఈ చట్టము యొక్క 15వ మరియు 16వ పరిచ్ఛేదములను గూర్చిన నిర్దేశములుగా అన్వయించుకొనవలెను. 1877 లోని 15వ చట్టము, 1871 లోని 9వ చట్టములను గురించిన కొన్ని నిర్దేశముల అన్వయము.

## అధ్యాయము 1.

## సాధారణముగా అనుభోగ హక్కులను గురించి.

4. అనుభోగ హక్కు అనునది - ఒక భూమి సొంతదారు లేక ఆక్రమణదారు అట్టి భూమిని లాభదాయకముగా అనుభవించుటకొరకు తన సొంతభూమికానట్టి మరొక "అనుభోగహక్కు" నిర్వచనము.

భూమిలో లేక ఆ భూమిపై లేక ఆ భూమి విషయములో ఏదైన చేయుటకు మరియు ఆ చేయుటను కొనసాగించుటకు, లేక ఏదైన చేయుటను నివారించుటకు మరియు ఆ నివారించుటను కొనసాగించుటకు అట్టి సొంతదారుగా, లేక ఆక్రమణదారుగా కలిగి యుండు హక్కు.

సేవ్య మరియు అనుసేవి సంపత్తులు; వాటి సొంతదారులు.

ఆ హక్కు ఏ భూమిని లాభదాయకముగా అనుభవించుట కొరకు కలదో ఆ భూమి సేవ్యసంపత్తి అనబడును; దాని సొంతదారు, లేక ఆక్రమణదారు సేవ్య సొంతదారు అనబడును; ఆ భారము ఏ భూమిపై అధిరోపించబడినదో ఆ భూమి అనుసేవి సంపత్తి అనబడును దాని సొంతదారు, లేక ఆక్రమణదారు అనుసేవి సొంతదారు అనబడును.

<u>విశదీకరణము</u>:- ఈ పరిచ్ఛేదపు మొదటి మరియు రెండవ ఖండములలో "భూమి" అను పదపరిధియందు శాశ్వతముగా భూబద్ధమైయున్న వస్తువులు కూడ చేరియుండును; "లాభదాయకముగా అనుభవించుట" అను పదబంధ పరిధియందు సంభావ్య సౌకర్యము, పరోక్ష ఆనుకూల్యము మరియు కేవల సదుపాయము కూడ చేరి యుండును; మరియు "ఏదైన చేయుటకు" అను పదబంధ పరిధియందు సేవ్యసంపత్తిని లాభదాయకముగా అనుభవించుట కొరకు సేవ్య సొంతదారుచే అనుసేవిసంపత్తి నేలలోని ఏదేని భాగము యొక్క లేక దానిపై పెరుగుచున్న లేక దానిపై ఉన్న దేనినైనను తొలగించుట, వినియోగించుట చేరియుండును:

<u>ఉదాహరణములు</u>.

(ఏ) ఒక ఇంటి సొంతదారుగా 'ఏ' ఆ ఇంటిని లాభదాయకముగా అనుభవించుటకు సంబంధించిన ప్రయోజనముల కొరకు తన పొరుగువాడైన 'బీ'కి చెందిన భూమి మీదుగా ఆ ఇంటికి పోవుటకు దారిహక్కు కలిగియున్నాడు. ఇది అనుభోగహక్కు.

(బీ) ఒక ఇంటి సొంతదారుగా 'ఏ' తన పొరుగువాడైన 'బీ'కి చెందిన భూమి గుండా వెళ్లి అందులోనున్న ఊటనుండి తన ఇంటి అవసరములకొరకు నీళ్లు తీసి కొనుటకు హక్కు కలిగియున్నాడు. ఇది అనుభోగహక్కు.

(సీ) ఒక ఇంటి సొంతదారుగా 'ఏ' ఆ ఇంటికి సంబంధించియున్న తోటలోని ఫౌంటెనులకు సరఫరా చేయుటకు నీటిని 'బీ'కి చెందిన జలధార నుండి తీసుకొనుటకు హక్కు కలిగియున్నాడు. ఇది అనుభోగహక్కు.

(డీ) ఒక ఇంటియొక్కయు, క్షేత్రముయొక్కయు సొంతదారుగా 'ఏ' తన సొంత పశువులను కొన్నిటిని 'బీ' యొక్క పొలములో మేపుకొనుటకు, లేక ఆ ఇంటిలో తాను, తన కుటుంబము, అతిథులు, కిరాయిదారులు, మరియు సేవకులు ఉపయోగించుకొనుటకు 'సీ' యొక్క చెరువులో నుండి నీటిని తీసికొనుటకు లేదా చేపలను పట్టుకొనుటకు, లేక 'డీ' యొక్క అడవినుండి కలప తీసికొనుటకు, లేక 'ఈ' యొక్క భూమిపైగల చెట్లనుండి రాలిన ఆకులను తన భూమిలో ఎరువుగా ఉపయోగించు కొనుటకు హక్కు కలిగియున్నాడు. ఇవి అనుభోగహక్కులు.

(ఈ) రాకపోకలకై ఒక భూమి ఉపరితలమును ఆక్రమించుకొను హక్కును 'ఏ' జనసామాన్యమునకు సమర్పించును. ఇది అనుభోగహక్కు కాదు.

(ఎఫ్) 'ఏ' తన భూమి నుండి పోవు ఒక జలమార్గమును శుభ్రము చేయుటకును, దిగువ తీరస్థ భూమి సొంతదారు అయిన 'బీ' మేలుకొరకు దానిని నిరాటంకముగా ఉంచుటకును బద్ధుడైయున్నాడు. ఇది అనుభోగహక్కు కాదు.

సతత మరియు అసతత, ప్రకట మరియు అప్రకట అనుభోగహక్కులు.

5. అనుభోగహక్కులు సతతమైనవిగా లేక అసతతమైనవిగా, ప్రకటమైనవిగా లేక అప్రకటమైనవిగా ఉండును.

దేనిని అనుభవించుట మనుష్యుడు ఏ కార్యము చేయకుండనే కొనసాగుచుండునో లేక కొనసాగవచ్చునో అది సతత అనుభోగహక్కు.

దేనిని అనుభవించుటకు మనుష్యుడు ఏదేని కార్యముచేయుట అవసరమగునో అది అసతత అనుభోగహక్కు.

సమర్థుడైన వ్యక్తి జాగ్రత్తగా చూచినచో అతనికి కాన్పించు ఒక శాశ్వత చిహ్నము ద్వారా ఉనికి చూపబడునది ప్రకట అనుభోగహక్కు.

అట్టి చిహ్నమేదియు లేనిది అప్రకట అనుభోగహక్కు.

<u>ఉదాహరణములు.</u>

(ఏ) తన పొరుగువాడైన 'ఏ'చే ఆటంకపరచబడకుండ కిటికీల గుండా వెలుతురు పొందుటకు 'బీ' యొక్క ఇంటికి అనుబద్ధమైయున్న హక్కు. ఇది సతత అనుభోగహక్కు.

(బీ) 'బీ' యొక్క భూమిపై నుండి పోవుటకు 'ఏ' యొక్క ఇంటికి అనుబంధమైయున్న దారిహక్కు. ఇది అసతత అనుభోగహక్కు.

(సీ) 'ఏ' యొక్క భూమి నుండి నీటిని ఒక అక్విడక్టు ద్వారా 'బీ' యొక్క భూమిపై నుండి ప్రవహింపజేయుటకు, అచటి నుండి నీటిని ఒక జలదారి ద్వారా పంపుటకు 'ఏ' యొక్క భూమికి అనుబద్ధమైయున్న హక్కులు. అట్టి విషయములు తెలిసిన వ్యక్తి జాగ్రత్తగా చూచిన మీదట ఆ జలదారి అగుపించును. ఇవి ప్రకట అనుభోగహక్కులు.

(డీ) 'బీ'ని అతని సొంత భూమిపై నిర్మాణము చేయుట నుండి నివారించుటకు 'ఏ' ఇంటికి అనుబద్ధమైయున్న హక్కు. ఇది అప్రకట అనుభోగహక్కు.

పరిమిత కాలపు లేక షరతుయుక్తమైన అనుభోగ హక్కు.

6. అనుభోగహక్కు శాశ్వతమైనదిగ గాని, కొన్ని సంవత్సరముల గడువు వరకు లేక ఇతర పరిమిత కాలము వరకు ఉండునదిగగాని, నియతకాలిక అంతరాయములకు లోబడినదిగగాని, ఒక నిశ్చిత స్థలములో లేక నిశ్చిత సమయములలో లేక కొన్ని నిశ్చిత గంటల మధ్య కాలములో లేక ఒక ప్రత్యేక ప్రయోజనముకొరకు లేక ఒక నిర్దిష్ట సంఘటన జరిగిన మీదట లేదా ఒక నిర్దిష్ట కార్యము నిర్వర్తింపబడిన లేదా నిర్వర్తింపబడకుండినమీదట ప్రారంభమగునను, లేక ప్రభావశూన్యమగునను, లేక ప్రభావశూన్యకరణీయమగునను షరతుపై మాత్రమే ఉపయోగింపబడదగినదిగగాని, ఉండవచ్చును.

అనుభోగహక్కులు కొన్ని హక్కులను పరిమితపరచునవై యుండుట.

7. అనుభోగహక్కులు ఈ క్రింద తెలిపిన హక్కులలో ఏదో ఒకదానిని పరిమిత పరచునవైయుండును; (అవేవనగా):-

అనుభవించుటకు అనన్యమైన హక్కు.

(ఏ) స్థిరాస్తి యొక్క ప్రతి సొంతదారు (తత్సమయమున అమలులోనున్న ఏదైన శాసనమునకు లోబడి) ఆ ఆస్తిని, దాని ఉత్పత్తులన్నింటిని మరియు దాని అనువృద్ధులను అనుభవించుటకును, వ్యయనము చేయుటకును కలిగియున్న అనన్యమైన హక్కు.

ఉన్నచోటునుబట్టి ఏర్పడు ఆనుకూల్యములకు హక్కు.

(బీ) స్థిరాస్తియొక్క ప్రతి సొంతదారు (తత్సమయమున అమలులోనున్న ఏదైన శాసనమునకు లోబడి) ఆ ఆస్తి ఉన్నచోటునుబట్టి ఏర్పడు ప్రకృతిసిద్ధమైన ఆనుకూల్యమును మరొకరిచే ఆటంకపరచబడకుండ అనుభవించుటకు కలిగియున్న హక్కు.

<u>పైన నిర్దేశించిన హక్కులకు ఉదాహరణములు.</u>

(ఏ) ఒక పట్టణములోని ప్రతి భూమి సొంతదారు, అట్టి భూమిపై – తత్సమయమున అమలులోనున్న ఏదేని పురపాలిక శాసనమునకు లోబడి – నిర్మాణము చేయుటకు అతనికి గల అనన్యమైన హక్కు.

(బీ) ఒక భూమిదరికి వేచుగాలి ఇతర వ్యక్తులచే అనుచితముగా కలుషితము చేయబడకుండ ఉండుటకు ప్రతి భూమి సొంతదారుకు గల హక్కు.

(సీ) ఎవరేని ఇతర వ్యక్తి కలిగించిన ధ్వని లేక కంపనము ద్వారా తన శారీరక సౌఖ్యమునకు గణనీయముగా, అనుచితముగా భంగము కలిగించబడకుండ ఉండుటకు ప్రతి ఇంటి సొంతదారుకు గల హక్కు.

(డీ) ప్రతి భూమి సొంతదారుకు ఆ భూమికి ఊర్ధ్వ దిశనుండి నేరుగా ఎంత వెలుతురు ప్రసరించునో ఎంత గాలివీచునో ఆ వెలుతురుకై, గాలికై గల హక్కు.

(ఈ) ప్రతి భూమి సొంతదారుకు, సహజ స్థితిలో ఆ భూమి ఉన్నప్పుడు దానికి, మరొక వ్యక్తికి చెందినదై, దాని క్రింద యున్నట్టియు, దాని ప్రక్కన ఉన్నట్టియు నేలవలన ప్రకృతిసిద్ధముగా లభించు ఆలంబము కలిగియుండుటకై గల హక్కు.

<u>విశదీకరణము</u>:- త్రవ్వబడునపుడు మరియు కృత్రిమపు ఒత్తిడికి గురిచేయబడునపుడు భూమి సహజస్థితిలో ఉండును; మరియు ఈ ఉదాహరణములో పేర్కొనిన "దాని క్రింద యున్నట్టియు, దాని ప్రక్కన ఉన్నట్టియు నేల" అనగా సేవ్యసంపత్తి దాని సహజ స్థితిలో ఉన్నపుడు దానికి ఆలంబముగా ఉండు నేల మాత్రమే అని అర్థము.

(ఎఫ్) తన హద్దులలోపల, తన భూమి ప్రక్కగా, లేక తన భూమిపై, లేక తన భూమిగుండా సహజముగా పారు, లేక ఇంకు నీరు అట్లు పారుటకు లేక ఇంకుటకు ముందు ఇతర వ్యక్తులచే అనుచితముగా కలుషితము చేయబడకుండ ఉండుటకు ప్రతి భూమి సొంతదారుకు గల హక్కు.

(జీ) తన హద్దుల లోపల భూమి క్రిందుగా ఒక నిర్దిష్ట మార్గములో పారని నీటినంతటిని, మరియు భూమి ఉపరితలముపై ఒక నిర్దిష్ట మార్గములో పారని నీటినంతటిని నిల్వచేయుటకును, వ్యయనముచేయుటకును ప్రతి భూమి సొంతదారుకు గల హక్కు.

(హెచ్) తన భూమి ప్రక్కగా, భూమిగుండా లేక భూమిపై ప్రకృతిసిద్ధమైన ఒక నిర్దిష్టమార్గములో పారు ప్రతియొక ప్రకృతిసిద్ధమైన జలధార నీటిని, ఎట్టి అంతరాయము లేకుండను, పరిమాణములోగాని, దిశలోగాని, వేగములో లేక ఉష్ణోగ్రతలోగాని ముఖ్యమైన మార్పు ఏదియు లేకుండను అట్టి సొంతదారు భూమి హద్దులలో ఇతర వ్యక్తులు పారనిమ్మటకు ప్రతిభూమి సొంతదారుకు గల హక్కు; ఒక ప్రకృతిసిద్ధమైన జలధార చేరునట్టి లేక బయటికి ప్రవహించునట్టి ఒక ప్రకృతిసిద్ధమైన సరస్సుకు, లేక కొలనుకు అనుకొనియున్న ప్రతిభూమి సొంతదారుకు, అట్టి సరస్సు లేక కొలను నీటిని పరిమాణములోగాని, ఉష్ణోగ్రతలో గాని ముఖ్యమైన మార్పు ఏదియు లేకుండ అట్టి సొంతదారుయొక్క హద్దుల లోపల ఇతర వ్యక్తులు ఉండనిమ్మటకు గల హక్కు.

(ఐ) ప్రతి ఎగువ భూమి సొంతదారుకు, ప్రకృతి సిద్ధముగా అట్టి భూమిలో ఉద్భవించి లేక అట్టి భూమిపైపడి నిర్దిష్ట మార్గములలో పారుచుండని నీటిని, ప్రక్కనున్న దిగువ భూమి సొంతదారు ఆ దిగువ భూమికి సహజముగా పారనిమ్మటకు గల హక్కు.

(జే) ఒక ప్రకృతిసిద్ధమైన జలధార, సరస్సు లేక కొలనుకు అనుకొనియున్న ప్రతిభూమి సొంతదారు, దాని నీటిని త్రాగుటకొరకును, ఇంటి అవసరములకొరకు వాడుకొనుటకును, వినియోగించుకొనుటకును మరియు తన పశువులకు, గొర్రెలకు నీరు త్రాగించుటకొరకును గల హక్కు; మరియు అట్టి భూమికి నీరుపారించుటకు దానిపై గల ఏదేని వినిర్మాణశాలకు నీటిని వాడుకొనుటకును, వినియోగించుకొనుటకును అట్టి

ప్రతి సొంతదారుకుగల హక్కు; అయితే అతడు అటువంటి ఇతర సొంతదారులకు అందు మూలముగా గణనీయమైన హాని కలిగించరాదు.

<u>విశదీకరణము</u>:- ప్రకృతిసిద్ధమైన జలధార అనగా, శాశ్వతమైనదైనను, విరామసహితమైనదైనను, ఆటుపోటుయుతమైనదైనను కాకున్నదైనను, భూమి ఉపరితలముపైనైనను భూమి క్రింది నుండియైనను, కేవలము ప్రకృతి ప్రవృత్తినిబట్టి ప్రకృతి సిద్ధమైనట్టియు విదితమైనట్టియు మార్గమున ప్రవహించు జలధార.

## <u>అధ్యాయము 2.</u>

## <u>అనుభోగహక్కుల అధిరోపణ, అర్జన, మరియు అంతరణ.</u>

8. ఏ వ్యక్తియైనను, ఏ సంపత్తిపై అనుభోగహక్కు భారము అధిరోపించబడ వలసియున్నదో ఆ సంపత్తిలో తనకు గల హితమును ఏ పరిస్థితులలో, ఎంతమేరకు తాను అంతరణ చేయవచ్చునో ఆ పరిస్థితులలోను అంతమేరకును అనుభోగహక్కును అధిరోపణ చేయవచ్చును. ఎవరు అనుభోగ హక్కులను అధిరోపణ చేయవచ్చును.

### <u>ఉదాహరణములు.</u>

(ఏ) 'ఏ' ముగియకుండవున్న ఇరువది సంవత్సరముల కాలావధిగల కౌలు క్రింద 'బీ' యొక్క భూమికి కౌలుదారుగా ఉండి, ఆ కౌలు క్రింది తన హితమును అంతరణ చేయుటకు అధికారము కలిగియున్నాడు. ఆ కౌలు అమలులో ఉండు కాలము వరకు లేక అంతకు తక్కువ కాలమువరకు కొనసాగునట్లు 'ఏ' ఆ భూమిపై అనుభోగ హక్కును అధిరోపణ చేయవచ్చును.

(బీ) 'ఏ' ఒక భూమికి తన జీవిత పర్యంత కౌలుదారైయున్నాడు. శేషహితము 'బీ'కి బేషరతుగా చెందును. 'బీ' సమ్మతితో తప్ప 'ఏ' ఆ భూమిపై తన జీవిత పర్యంత హితము అంతమొందిన తరువాత కొనసాగునట్టి అనుభోగహక్కును అధిరోపణ చేయజాలడు.

(సీ) 'ఏ' 'బీ' మరియు 'సీ'లు ఒక భూమికి తోటి-సొంతదారులుగా ఉన్నారు. 'బీ' మరియు 'సీ'ల సమ్మతి లేకుండ 'ఏ' ఆ భూమిపై లేక దాని ఏదైన భాగముపై అనుభోగహక్కును అధిరోపణ చేయజాలడు.

(డీ) 'ఏ' అయిదు సంవత్సరముల కాలావధి వరకు 'ఏక్స్' అను పొలము నకు, 'బీ' పదిసంవత్సరముల కాలావధి వరకు 'వై' అను పొలమునకు ఒకే కౌలుదాత యొక్క కౌలుదారులై యున్నారు.

'ఏ'కు తన కౌలుక్రింద గల హితము అంతరణీయమైనది; కాని 'బీ'కి గల హితము అంతరణీయమైనది కాదు 'ఏ' 'ఏక్స్'పై 'బీ' పక్షముగా 'ఏ' యొక్క కౌలుతో సమాప్తమగునట్టి దారి హక్కుకు అధిరోపణ చేయవచ్చును.

9. 8వ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, అనుసేవీ సొంతదారు, అనుసేవీ సంపత్తిపై అప్పటికిఉన్న అనుభోగహక్కు ఉపయోగమును తగ్గించని విధముగా ఏ అనుభోగహక్కునైనను అధిరోపణ చేయవచ్చును. కాని అతడు సేవ్య సొంతదారు సమ్మతి లేకుండ, అనుసేవీ సంపత్తిపై అట్టి ఉపయోగమును తగ్గించు అనుభోగ హక్కును అధిరోపణ చేయజాలడు. అనుసేవీ సొంతదారులు.

### <u>ఉదాహరణములు.</u>

(ఏ) 'ఏ' తన మిల్లుకు సంబంధించి, 'బీ'కి చెందిన జలధారలోని నీరు ఆ మిల్లుకు సూర్యోదయము నుండి మధ్యాహ్నము వరకు నిరంతరాయముగా ప్రవహించు టకు హక్కు కలిగియున్నాడు. మధ్యాహ్నము నుండి సూర్యాస్తమయమువరకు ఆ

జలధారలోని నీటిని నుష్కించకుండునట్లు 'సీ'కి 'బీ' హక్కు ఈయవచ్చును. అయితే దాని మూలముగా 'ఏ'కు సరఫరా అయ్యే నీరు తగ్గకూడదు.

(బీ) 'ఏ' తన ఇంటికి సంబంధించి, 'బీ'కి చెందిన భూమి మీదుగా దారి హక్కు కలిగియున్నాడు. 'బీ' ఆ దారిలో పెరుగు పచ్చిగడ్డిని తన పొరుగునయున్న క్షేత్రపు సొంతదారగు 'సీ'కి పశువులను మేపుకొను హక్కును ఈయవచ్చును. అయితే అందుమూలముగా 'ఏ'కు గల దారి హక్కుకు ఆటంకము కలుగరాదు.

లీజుదాత, తాకట్టుకర్త.

10. 8వ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, లీజుదాత లీజు ఆస్తిపై లీజుదారుకు గల హక్కులకు భంగము కలిగించని ఏ అనుభోగహక్కునైనను అధిరోపణ చేయవచ్చును. మరియు తాకట్టుకర్త తాకట్టు ఆస్తిపై, ప్రతిభూతిని చాలనిదిగా చేయని ఏ అనుభోగ హక్కునైనను అధిరోపణ చేయవచ్చును. కాని లీజుదాతగాని, తాకట్టుకర్త గాని లీజు దారు లేక తాకట్టుదారు సమ్మతి లేకుండ, అట్టి ఆస్తిపై మరే అనుభోగహక్కునుగాని - అది లీజు సమాప్తమైన మీదట లేక తాకట్టు విమోచనము చేయబడిన మీదట అమలు లోనికి వచ్చునదైననే తప్ప - అధిరోపణ చేయరాదు.

<u>విశదీకరణము</u>:- తాకట్టు ఆస్తి విలువ, తత్ సమయమున ఆ తాకట్టుపై రావలసియున్న మొత్తము కంటె, అందు మూడింట ఒక వంతు మేరకు లేక అది భవనములతో కూడియున్నదైనచో సగము మేరకు మించియున్ననే తప్ప, ఈ పరిచ్ఛేదపు అర్థములో ప్రతిభూతి చాలనిదగును.

లీజుదారు.

11. ఏ లీజుదారుగాని, ఉత్పన్నపాతముగల ఇతర వ్యక్తిగాని, అట్లు అతడు కలిగియున్న ఆస్తిపై, తన పాతము ముగిసిన పిమ్మట అమలులోనికి వచ్చునట్లు లేక లీజుదాత యొక్క లేదా ఉన్నత ప్రొప్రయిటరు యొక్క హక్కుకు భంగకరమగునట్లు ఏదేని అనుభోగహక్కును అధిరోపణ చేయరాదు.

ఎవరు అనుభోగ హక్కులను ఆర్జించవచ్చును.

12. అనుభోగహక్కును, ఏ స్థిరాస్తిని లాభదాయకముగా అనుభవించుట కొరకు ఆ హక్కు సృష్టింపబడినదో ఆ స్థిరాస్తి సొంతదారుగాని, అతని తరఫున ఆ ఆస్తిని స్వాధీనమునందు కలిగియున్న ఏ వ్యక్తిగాని ఆర్జించవచ్చును.

స్థిరాస్తియొక్క ఇద్దరు లేక అంతకెక్కువ మంది తోటి-సొంతదారులలో ఒకరు, మరొకరి లేక ఇతరుల సమ్మతితో గాని, సమ్మతి లేకుండగాని, అట్టి సొంత దారుగా ఆ భూమిని లాభదాయకముగా అనుభవించుటకొరకు అనుభోగహక్కును ఆర్జించవచ్చును.

ఏ స్థిరాస్తి లీజుదారుగాని, ఇతరమైన తన స్థిరాస్తిని లాభదాయకముగా అనుభవించుట కొరకు, తన లీజులో చేరియున్న ఆస్తిలో లేక దానిపై అనుభోగహక్కును ఆర్జింపజాలడు.

ఆవశ్యక అనుభోగ హక్కులు మరియు అనుభోగహక్కులకు సదృశమైన హక్కులు.

13. ఒక వ్యక్తి స్థిరాస్తిని మరొక వ్యక్తికి అంతరణ చేసినయెడల లేక వీలునామా ద్వారా ఇచ్చిన యెడల -

(ఏ) ఆ అంతరణ చేయబడిన, లేక వీలునామా ద్వారా ఈయబడిన ఆస్తిని అనుభవించుటకు, అంతరణకర్తకు లేక మరణశాసనకర్తకు చెందిన మరొక స్థిరాస్తిలో అనుభోగహక్కు ఆవశ్యకమైనచో, అంతరణ స్వీకర్తకు లేక అనురిక్థగ్రాహికి అట్టి అనుభోగహక్కు ఉండును; లేక

(బీ) అట్టి అనుభోగహక్కు ప్రకటమైనదియు, సతతమైనదియు, ఆ అంతరణ లేక అనురిక్థము అమలులోనికి వచ్చినపుడు అనుభవించబడుచుండిన రీతిగా సదరు ఆస్తిని అనుభవించుటకు ఆవశ్యకమైనదియు అయినచో, వేరు ఉద్దేశము అభివ్యక్తము చేయబడియున్ననే తప్ప, లేక ఆవశ్యకముగా గర్భితమైయున్ననే తప్ప, అంతరణ స్వీకర్తకు లేక అనురిక్థగ్రాహికి అట్టి అనుభోగహక్కు ఉండును; లేక

(సీ) అంతరణకర్త, లేక మరణశాసనకర్త యొక్క ఇతర స్థిరాస్తిని అనుభవించుటకు అంతరణ లేక వీలునామా ద్వారా ఈయబడిన ఆస్తిలో అనుభోగహక్కు ఆవశ్యకమైనచో, అంతరణకర్తకు లేక మరణశాసనకర్త యొక్క శాసనిక ప్రతినిధికి అట్టి అనుభోగహక్కు ఉండును; లేక

(డీ) అట్టి అనుభోగహక్కు ప్రకటమైనదియు, సతతమైనదియు, ఆ అంతరణ లేక అనురిక్థము అమలులోనికి వచ్చినపుడు అనుభవించబడుచుండిన రీతిగా సదరు ఆస్తిని అనుభవించుటకు ఆవశ్యకమైనదియు అయినచో, వేరు ఉద్దేశము అభివ్యక్తము చేయబడియున్ననే తప్ప లేక ఆవశ్యకముగా గర్భితమైయున్ననే తప్ప, అంతరణకర్తకు లేక మరణశాసనకర్త యొక్క శాసనిక ప్రతినిధికి అట్టి అనుభోగహక్కు ఉండును.

అనేక వ్యక్తులకు చెందిన ఉమ్మడి ఆస్తి పంపకము చేయబడినపుడు.-

(ఈ) వారిలో ఒకరి వాటాను అనుభవించుట కొరకు మరొకరి వాటాపై అనుభోగహక్కు ఆవశ్యకమైనచో, మొదట తెలిపిన వ్యక్తికి అట్టి అనుభోగహక్కు ఉండును; లేక

(ఎఫ్) అట్టి అనుభోగహక్కు ప్రకటమైనదియు, సతతమైనదియు, పంపకము జరిగినపుడు అనుభవింపబడుచుండిన రీతిగా మొదట తెలిపిన వ్యక్తి యొక్క వాటాను అనుభవించుటకు ఆవశ్యకమైనదియు అయినచో, వేరు ఉద్దేశము అభివ్యక్తము చేయబడియున్ననే తప్ప లేక ఆవశ్యకముగా గర్భితమైయున్ననే తప్ప, అతనికి అట్టి అనుభోగహక్కు ఉండును.

ఈ పరిచ్ఛేదపు (ఏ) (సీ) మరియు (ఈ) ఖండములలో పేర్కొనిన అనుభోగహక్కులు ఆవశ్యక అనుభోగహక్కులు అనబడును.

స్థిరాస్తి శాసనవర్తనము ద్వారా సంక్రమించునెడల అది అట్లు ఎవరి నుండి ఎవరికి సంక్రమించునో ఆ వ్యక్తులు వరుసగా, ఈ పరిచ్ఛేదము నిమిత్తము అంతరణకర్తగా మరియు అంతరణస్వీకర్తగా భావింపబడవలెను.

## ఉదాహరణములు.

(ఏ) వ్యావసాయక ప్రయోజనములకు మాత్రమే అపుడు ఉపయోగింపబడుచుండిన ఒక పొలమును 'ఏ' 'బీ'కి విక్రయించును. దానికి ఆనుకొని ఉన్నట్టి 'ఏ'కు చెందిన భూమి మీదుగా పోవుట ద్వారా లేక మరొకరి భూమిపై అక్రమప్రవేశము చేయుట ద్వారా తప్ప ఆ భూమికి వేరు మార్గములేదు. విక్రయింపబడిన పొలము లోనికి దానికి ఆనుకుని ఉన్న 'ఏ' భూమి మీదుగా పోవుటకు 'బీ'కి దారి హక్కు వ్యావసాయక ప్రయోజనముల కొరకు మాత్రమే ఉండును.

(బీ) రెండు పొలముల సొంతదారు అయిన 'ఏ' అందులో ఒక దానిని 'బీ'కి విక్రయించి మరొక దానిని తానే ఉంచుకొనును. తాను ఉంచుకొనిన పొలము ఆ విక్రయపు తేదీన వ్యావసాయిక ప్రయోజనములకు మాత్రమే ఉపయోగింపబడుచుండెడిది; మరియు 'బీ'కి విక్రయించిన పొలము మీదుగా పోవుట ద్వారా తప్ప దానిని చేరు మార్గము లేదు. తాను ఉంచుకొనిన భూమిలోనికి వ్యావసాయిక ప్రయోజనముల కొరకు మాత్రమే 'బీ'కి విక్రయించిన భూమి మీదుగా పోవుటకు 'ఏ'కు దారి హక్కు ఉండును.

(సీ) 'ఏ' తన భూమి వైపుకు కిటికీలు గల ఒక ఇంటిని 'బీ'కి విక్రయించి ఆ భూమిని 'ఏ' తానే ఉంచుకొనును. విక్రయము జరిగినపుడు అనుభవింపబడుచుండిన రీతిగా ఆ ఇంటిని అనుభవించుటకు 'ఏ'కు చెందిన భూమి మీదుగా కిటికీల వైపుకు వచ్చు వెలుతురు ఆవశ్యకము. ఆ వెలుతురుకు 'బీ'కి హక్కు కలదు. ఆ తరువాత 'ఏ' తన భూమిపై నిర్మాణము చేయుట ద్వారా ఆ వెలుతురును ఆటంకపరచుటకు వీలులేదు.

(డీ) 'ఏ' తన భూమి వైపుకు కిటికీలుగల ఒక ఇంటిని 'బీ'కి విక్రయించును. విక్రయము జరిగినపుడు అనుభవింపబడుచుండిన రీతిగా ఆ ఇంటిని అనుభవించుటకు 'ఏ'కు చెందిన భూమి మీదుగా కిటికీల వైపుకు వచ్చు వెలుతురు ఆవశ్యకము, ఆ తరువాత 'ఏ' ఆ భూమిని 'సీ'కి విక్రయించును. ఇచట, ఆ భూమి 'ఏ'కు చెంది యున్నపుడు ఏ భారములకు లోబడి యుండెనో వాటికి లోబడియే 'సీ' ఆ భూమిని పొందినాడు కావున అతడు ఆ భూమిపై నిర్మాణము చేయుట ద్వారా ఆ వెలుతురును ఆటంకపరచుటకు వీలులేదు.

(ఈ) 'ఏ' ఒక ఇంటికిని, దానికి ఆనుకుని ఉన్న భూమికిని సొంతదారు. ఆ ఇంటి కిటికీలు ఆ భూమి వైపుకు ఉన్నవి. 'ఏ' ఆ ఇంటిని 'బీ'కి మరియు అదే సమయమున ఆ భూమిని 'సీ'కి విక్రయించును. ఆ విక్రయము జరిగినపుడు అనుభవింపబడుచుండిన రీతిగా ఆ ఇంటిని అనుభవించుటకు ఆ భూమి మీదుగావచ్చు వెలుతురు ఆవశ్యకము. ఇచట 'ఏ' 'బీ'కి వెలుతురు హక్కును గర్భితముగా ఇచ్చును మరియు అట్టి వెలుతురును ఆటంకపరచునట్లుగా ఎట్టి నిర్మాణమును తాను చేయ కూడదనే నిర్బంధమునకు లోబడియే 'సీ' ఆ భూమిని పొందును.

(ఎఫ్). 'ఏ' ఒక ఇంటికిని, దానికి ఆనుకునియున్న భూమికిని సొంతదారు. ఆ ఇంటి కిటికీలు ఆ భూమి వైపుకు ఉన్నవి. 'ఏ' అభివ్యక్తముగా ఎట్టి అనుభోగ హక్కును ప్రత్యేకించుకొనకుండ ఆ భూమిని 'బీ'కి విక్రయించి ఆ ఇంటిని తాను ఉంచుకొనును. విక్రయము జరిగినపుడు అనుభవింపబడుచుండిన రీతిగా ఆ ఇంటిని అనుభవించుటకు ఆ భూమి మీదుగా వచ్చు వెలుతురు ఆవశ్యకము. ఆ వెలుతురుకు 'ఏ'కు హక్కు కలదు. అట్టి వెలుతురును ఆటంకపరచునట్లు 'బీ' ఆ భూమిపై నిర్మాణము చేయుటకు వీలులేదు.

(జీ) ఒక ఇంటి సొంతదారు అయిన 'ఏ' దానికి ఆనుకుని ఉన్న భూమిపై నిర్మింపబడిన ఒక కార్ఖానాను 'బీ'కి విక్రయించును. ఆవశ్యకమైనపుడు ఆ కార్ఖానా నుండి వచ్చు పొగ మరియు ఆవిరితో గాలిని కలుషితము చేయుటకు 'బీ'కి 'ఏ'పై హక్కు ఉండును.

(హెచ్) ఒక దాని కొకటి ఆనుకుని ఉన్న 'వై' మరియు 'జడ్' అను రెండు ఇండ్ల సొంతదారు అయిన 'ఏ' 'వై'ని 'బీ'కి విక్రయించి 'జడ్'ను తాను ఉంచు కొనును. రెండు ఇండ్లకు కలిసి ఉన్నట్టియు, విక్రయము జరిగినపుడు అనుభవింప బడుచుండిన రీతిగా 'వై'ని అనుభవించుటకు ఆవశ్యకమైనట్టియు సమస్త మురికి కాలువల, జలదారుల ఉపయోగమునకు 'బీ'కి హక్కు ఉండును; మరియు రెండు ఇండ్లకు కలిసి ఉన్నట్టియు, విక్రయము జరిగినపుడు అనుభవింపబడుచుండిన రీతిగా 'జడ్'ను అనుభవించుటకు ఆవశ్యకమైనట్టియు సమస్త మురికి కాలువల, జలదారుల ఉపయోగమునకు 'ఏ'కు హక్కు ఉండును.

(ఐ). ఒక దాని కొకటి ఆనుకుని ఉన్న రెండు భవనముల సొంతదారు అయిన 'ఏ' అందులో ఒక దానిని 'బీ'కి విక్రయించి, మరొక దానిని తాను ఉంచుకొనును. 'ఏ' యొక్క భవనము నుండి పార్శ్విక ఆలంబమునకు 'బీ'కి హక్కు ఉండును మరియు 'బీ' యొక్క భవనము నుండి పార్శ్విక ఆలంబమునకు 'ఏ'కు హక్కు ఉండును.

(జే) ఒక దాని కొకటి ఆనుకుని ఉన్న రెండు భవనముల సొంతదారు అయిన 'ఏ' అందులో ఒక దానిని 'బీ'కి మరొక దానిని 'సీ'కి విక్రయించును. 'బీ' యొక్క భవనము నుండి పార్శ్విక ఆలంబమునకు 'సీ'కి హక్కు ఉండును. మరియు 'సీ' యొక్క భవనము నుండి పార్శ్విక ఆలంబమునకు 'బీ'కి హక్కు ఉండును.

(కే) ఇల్లు కట్టుటక్కై భూములను 'ఏ' 'బీ'కి ఇచ్చును. ఇంటి భద్రతకొరకు, 'ఏ' యొక్క భూమి నుండి ఆవశ్యకమైనట్టి పార్శ్వక మరియు అడుగు భాగపు ఆలంబమునకు 'బీ'కి హక్కు ఉండును.

(ఎల్) స్లైడింగు కట్టుటకుగాను ఒక రైల్వే కంపెనీ 'బీ'కి చెందిన భూమిలో ఒక భాగమును భూమి అర్జన చట్టము, 1870 (1870లోని 10వ చట్టము) క్రింద నిర్బంధముగా ఆర్జించును. ఆ స్లైడింగు భద్రతకొరకు దానికి ఆనుకునియున్న 'బీ' భూమి నుండి ఆవశ్యకమైనట్టి పార్శ్వక ఆలంబమునకు కంపెనీకి హక్కు ఉండును.

(ఎం) ఉమ్మడి ఆస్తి పంపకము వలన ఒక భవనములో పైగదికి 'ఏ' సొంతదారు అగును, ఆ భవనములో ఆ గది క్రిందనే ఉన్న భాగమునకు 'బీ' సొంతదారు అగును. పై గది భద్రతకొరకు 'బీ' భాగము నుండి ఆవశ్యకమైన ఊర్ధ్వ ఆలంబమునకు 'ఏ'కు హక్కు ఉండును.

(ఎన్) 'ఏ' ఒక ఇంటిని మరియు స్థలములను ఒక ప్రత్యేక వ్యాపారమునకై 'బీ'కి అద్దెకు ఇచ్చును. 'బీ' వాటిలో ప్రవేశించుటకు 'ఏ'కు చెందిన భూమిలో నుండి తప్ప దారి లేదు. ఆ యింటిలోను స్థలములోను 'బీ' సాగించు వ్యాపారమునకు ఆ భూమి మీదుగా అనువైన దారికి 'బీ'కి హక్కు ఉండును.

14. 13వ పరిచ్ఛేదము క్రింద ఆవశ్యకమైన దారి హక్కు ఏర్పడినపుడు, అంతరణకర్త, మరణశాసనకర్త యొక్క శాసనిక ప్రతినిధి, లేక సందర్భానుసారముగా ఆ హక్కుకు గురియైన వాటా యొక్క సొంతదారు ఆ దారిని నిర్ధారణ చేయుటకు హక్కు కలిగియుండును. కాని అది సేవ్య సొంతదారుకు సౌకర్యవంతమైనదై యుండవలెను. ఆవశ్యకమైన దారి నిర్ధారణ.

దారిని నిర్ధారణ చేయుటకు హక్కుగల వ్యక్తి అట్లు చేయుటకు నిరాకరించినపుడు లేక నిర్లక్ష్యము చేసినపుడు సేవ్య సొంతదారు దానిని నిర్ధారణ చేయవచ్చును.

15. ఏదేని భవనముతోపాటు ఆ భవనమునకు చేరుటను, వెలుతురును లేక గాలిని ఉపయోగించుకొనుటను ఒక అనుభోగహక్కుగను, నిరంతరాయముగను ఇరవై సంవత్సరములపాటు శాంతియుతముగా అనుభవించినయెడల, చిరకాలానుభవము ద్వారా ఆర్జన.

మరియు ఒక వ్యక్తి యొక్క భూమి నుండి లేక భూబద్ధమైయున్న వస్తువుల నుండి ఆలంబము, మరొక వ్యక్తికి చెందియుండి కృత్రిమ ఒత్తిడికి గురిచేయబడిన ఇతర భూమిచే లేక భూబద్ధమైన వస్తువులచే దానిని ఒక అనుభోగహక్కుగను నిరంతరాయముగను ఇరవై సంవత్సరములపాటు శాంతియుతముగా పొందబడియున్న యెడల,

మరియు ఒక దారి హక్కును లేక ఏదైన ఇతర అనుభోగహక్కును అందుకు హక్కుమూలము క్లెయిముచేయు ఏ వ్యక్తియైనను ఒక అనుభోగహక్కుగను, హక్కునుబట్టియు, నిరంతరాయముగను ఇరువది సంవత్సరములపాటు శాంతియుతము గను, బాహాటముగను అనుభవించినయెడల,

అట్లు చేరుటకు వెలుతురును లేక గాలిని ఉపయోగించుకొనుటకు హక్కు, ఆలంబమునకు గల హక్కు లేక ఇతర అనుభోగహక్కు సంపూర్ణమైనదగును.

సదరు ప్రతి ఇరవై సంవత్సరముల కాలావధి, అట్టి కాలావధికి సంబంధించిన క్లెయిమును ప్రతిఘటించు దావావేయబడుటకు అవ్యవహిత పూర్వపు రెండు సంవత్సరముల లోపల అంతమగు కాలావధిగా ఎంచబడవలెను.

<u>విశదీకరణము-1.</u> ఏ ఆస్తిపై హక్కు క్లెయిము చేయబడినదో ఆ ఆస్తి సొంతదారుతో లేక ఆక్రమణదారుతో చేసికొనిన కరారును పురస్కరించుకొని అనుభవించుట

జరిగియుండి, అట్టి హక్కు ఒక అనుభోగహక్కుగా ఈయబడియుండలేదని, లేక అనుభోగహక్కుగా ఈయబడియుండినచో అది ఒక పరిమిత కాలావధి వరకు లేక ఒక షరతుకులోబరచి ఆ షరతు నెరవేర్చబడిన మీదట నిలిచిపోవునట్లు ఈయబడినదని ఆ కరారు వలన విదితమైనపుడు ఈ పరిచ్ఛేదపు భావములో అది అనుభవించుటకాదు.

<u>విశదీకరణము 2</u>:- క్లెయిముదారుకానట్టి వ్యక్తిచేసిన కార్యము వలన కలిగిన ఆటంకము కారణముగా అనుభవము వాస్తవముగా నిలిచిపోయిననే తప్ప, మరియు అట్టి ఆటంకమును గూర్చియు, దానిని కలిగించు లేక కలిగించుటకు ప్రాధికారమిచ్చిన వ్యక్తిని గూర్చియు క్లెయిముదారుకు తెలిసిన తరువాత ఒక సంవత్సరముపాటు అట్టి ఆటంకము సహించబడిననే తప్ప లేక మౌనముగా అంగీకరించబడిననే తప్ప, ఏదియు ఈ పరిచ్ఛేదపు భావములో అంతరాయముకాదు.

<u>విశదీకరణము 3</u>:- సేవ్య సొంతదారుతో అనుసేవి సొంతదారు చేసికొనిన కాంట్రాక్టును పురస్కరించుకొని, అనుభవించుటను కొంతకాలము నిలిపివేయుట ఈ పరిచ్ఛేదపు భావములో అంతరాయము కాదు.

<u>విశదీకరణము 4</u>:- నీటిని కలుషితము చేయుటకుగల అనుభోగహక్కు విషయములో, అనుసేవి సంపత్తికి అట్టి కాలుష్యమువలన మొదటిసారి ప్రత్యక్షముగా చెడు పరిణామము కలిగినపుడు సదరు ఇరవై సంవత్సరముల కాలావధి ప్రారంభమగును.

ఏ ఆస్తిపై ఈ పరిచ్ఛేదము క్రింద హక్కు క్లెయిము చేయబడినదో ఆ ఆస్తి ప్రభుత్వమునకు చెందినదైనపుడు "ఇరువది సంవత్సరములు" అను పదములకు బదులు "ముప్పది సంవత్సరములు" అను పదములు ఉంచబడినట్లుగా ఈ పరిచ్ఛేదమును అన్వయించవలెను.

<u>ఉదాహరణములు</u>.

(ఏ) దారి హక్కును ఆటంకపరచినందుకు 1883లో దావా వేయబడినది. అట్టి ఆటంకమును ప్రతివాది ఒప్పుకొనును. కాని దారి హక్కు లేదనును. వాది, అట్టి దారికి హక్కుమూలమును క్లెయిముచేయుచు, అది 1862 జనవరి 1వ తేదీనుండి 1882 జనవరి 1వ తేదీవరకు ఒక అనుభోగహక్కుగాను హక్కునుబట్టియు నిరంతరాయముగా తనచే శాంతియుతముగను, బాహాటముగను అనుభవింపబడినదని రుజువుచేయును. వాది తనకు అనుకూలమైన తీర్పుకు హక్కు కలిగియుండును.

(బీ) ఇదే విధమైన దావాలో, వాది ఆ హక్కు తనచే శాంతియుతముగను, బాహాటముగను ఇరువది సంవత్సరములు అనుభవింపబడినదని చూపును. ఆ కాలావధిలో ఒక సంవత్సరము వాది ఒక లీజుదారుగా అనుసేవి సంపత్తి స్వాధీనమునకు హక్కు కలిగియుండి ఆ హక్కును అట్టి లీజుదారుగ అనుభవించినాడని ప్రతివాది రుజువు పరచును. దారి హక్కు "ఒక అనుభోగహక్కుగా" ఇరువది సంవత్సరములపాటు అనుభవింపబడలేదు. కాబట్టి దావాను కొట్టివేయవలెను.

(సీ) ఇదే విధమైన దావాలో వాది ఆ హక్కు తనచే శాంతియుతముగను, బాహాటముగను ఇరువది సంవత్సరములు అనుభవింపబడినదని చూపును. ఆ ఇరువది సంవత్సరముల కాలములో వాది, తాను ఆ దారిని హక్కునుబట్టి ఉపయోగించుట లేదని ఒప్పుకొని ఆ హక్కును అనుభవించుటకు అనుమతి ఈయవలసినదని తనను (ప్రతివాదిని) కోరినాడని ప్రతివాది రుజువుపరచును. దారిహక్కు "ఒక హక్కుగా" ఇరువది సంవత్సరములపాటు అనుభవింపబడలేదు కాబట్టి దావాను కొట్టివేయవలెను.

అనుసేవిసంపత్తి ఉత్తర హక్కు దారుకు అనుకూలముగ మినహాయింపు.

16. అయితే, ఏ భూమి యందు, ఏ భూమి మీదుగా లేక ఏ భూమి నుండి ఏదేని అనుభోగహక్కు అనుభవింపబడినదో, లేక ఉత్పన్నమైనదో ఆ భూమిని, జీవిత పర్యంత హితము క్రిందగాని, దానిని పురస్కరించుకొని గాని, అనుదానము

చేయబడినప్పటి నుండి మూడు సంవత్సరములకు మించిన కాలావధి కొరకు గాని కలిగి యున్న యెడల అట్టి హితము, లేక కాలావధి అంతమొందినపుడు సదరు భూమికి హక్కు కలిగియున్న వ్యక్తిచే, అట్లు అంతమొందిన పిదప మూడు సంవత్సరముల లోపల క్లెయిము ప్రతిఘటింపబడిన సందర్భములో, అట్టి హితము, లేక కాలావధి కొనసాగు చుండగా అట్టి అనుభోగహక్కు అనుభవింపబడిన కాలమును, పై కడపట పేర్కొనిన ఇరువది సంవత్సరముల కాలావధిని సంగణన చేయుటలో మినహాయించవలెను.

ఉదాహరణము.

'బీ' కి చెందిన భూమి మీదుగా తనకు దారిహక్కు ఉన్నదను ప్రఖ్యానము కొరకు 'ఏ' దావావేయును. ఆ హక్కును తాను ఇరువది అయిదు సంవత్సరములపాటు అనుభవించినట్లు 'ఏ' రుజువుపరచును. కాని అందులో పది సంవత్సరములు ఆ భూమిలో 'సీ' కి జీవితపర్యంత హితము ఉండెననియు, 'సీ' మరణించగా 'బీ' తాను ఆ భూమికి హక్కుదారు అయినట్లును, ఆ హక్కుకు 'ఏ' చేసిన క్లెయిమును 'సీ' మరణించిన తరువాత రెండు సంవత్సరముల లోపల తాను సవాలు చేసినట్లును చూపును. ఈ పరిచ్ఛేదపు నిబంధనల ప్రకారము 'ఏ' పదునైదు సంవత్సరముల అనుభవమును మాత్రమే రుజువుపరచినాడు కాబట్టి దావాను కొట్టివేయవలెను.

17. 15వ పరిచ్ఛేదము క్రింద ఆర్జింపబడిన అనుభోగహక్కులు చిరకాలానుభవము ద్వారా ఆర్జింపబడినవని చెప్పబడును. అవి చిరకాలానుభవ హక్కులనబడును. చిరకాలానుభవము ద్వారా ఆర్జింపబడజాలని హక్కులు.

ఈ క్రింది హక్కులలో ఏవియు అట్లు ఆర్జింపబడజాలవు:-

(ఏ) హక్కుకు సంబంధించిన విషయ వస్తువును, లేక హక్కు ఆర్జించబడినచో ఏ ఆస్తిపై భారము అధిరోపింపబడునో ఆ ఆస్తిని పూర్తిగా నాశము చేయు ప్రవృత్తిగల హక్కు;

(బీ) ఖాళీ స్థలమునకు వెలుతురు, లేక గాలి నిరాటంకముగా వచ్చుటకు హక్కు;

(సీ) జలధారగా ప్రవహించుచుండనట్టియు, కొలనులోగాని, చెరువులోగాని ఇతర విధముగా గాని శాశ్వతముగా నిలిచియుండనట్టియు ఉపరితల జలమునకు హక్కు;

(డీ) ఒక నిర్దిష్ట మార్గములో పారుచుండని భూగర్భ జలమునకు హక్కు.

18. ఒక స్థానిక ఆచారమునుబట్టి ఒక అనుభోగహక్కు ఆర్జింపబడవచ్చును. అట్టి అనుభోగహక్కులు ఆచారగతమైన అనుభోగహక్కులు అనబడును. ఆచారగతమైన అనుభోగహక్కులు.

ఉదాహరణములు.

(ఏ) ఒక గ్రామములోని ఆచారము ప్రకారము, ఆ గ్రామములోని భూమిని సేద్యముచేయు ప్రతి వ్యవసాయదారుకు, అట్టి వ్యవసాయదారుగా తన పశువులను ఉమ్మడి పచ్చికబయళ్లలో మేపుకొను హక్కు కలదు. 'ఏ' ఆ గ్రామములో ఒక టీడు భూమికి కౌలుదారు అయి ఆ భూమిని దున్ని సేద్యముచేయును. తద్వారా అతడు ఆచారము ననుసరించి తన పశువులను మేపుకొనుటకు అనుభోగహక్కును ఆర్జించును.

(బీ) ఒక పట్టణములోని ఆచారము ప్రకారము, ఏదేని ఇంటి సొంతదారు, లేక ఆక్రమణదారు తన పొరుగువారి ఏకాంతతకు గణనీయముగా భంగము కలిగించునట్లు ఆ ఇంటికి క్రొత్తగా కిటికీలు పెట్టకూడదు. ఆ పట్టణములో 'బీ' ఇంటి దగ్గరగా 'ఏ' ఇల్లు కట్టును. 'ఏ' యొక్క ఇంటిలో మామూలుగా చూడదగని భాగములు కనుపించునట్లుగా 'బీ' తన ఇంటికి క్రొత్తగా కిటికీలు పెట్టకూడదనే అనుభోగహక్కును 'ఏ' ఆర్జించును. అటువంటి అనుభోగహక్కునే 'ఏ' ఇంటివిషయములో 'బీ' ఆర్జించును.

సేవ్యసంపత్తి అంతరణలో అనుభోగహక్కు బదిలీ అగును.

19. సేవ్య సంపత్తి పక్షకారుల కార్యము ద్వారా, లేక శాసనవర్తనము ద్వారా అంతరణ చేయబడునెడల లేక సంక్రమించునెడల తద్విరుద్ధమైన ఉద్దేశము కాన్పించిననే తప్ప, ఆ అంతరణ, లేక సంక్రమణతో అది ఎవరి పక్షమున జరిగినదో ఆ వ్యక్తికి అనుభోగహక్కు బదిలీ అయినట్లు భావించవలెను.

ఉదాహరణము.

దారిహక్కు అనుబద్ధమైయున్న ఒక భూమి 'ఏ'కు కలదు. ఆ భూమిని 'ఏ' ఇరువది సంవత్సరములకు 'బీ'కి కౌలుకిచ్చును. ఆ కౌలు కొనసాగునంతకాలము ఆ దారిహక్కు 'బీ' లోను అతని శాసనసమ్మత ప్రతినిధులలోను నిహితమైయుండును.

## అధ్యాయము 3.

## అనుభోగహక్కుల ప్రసంగతులు.

నియమములు కాంట్రాక్టుకు గాని, హక్కు మూలమునకుగాని లోబడియుండుట.

20. అనుసేవిసంపత్తి విషయములో సేవ్యసంపత్తి సొంతదారుకును అనుసేవి సంపత్తి సొంతదారుకును మధ్య జరిగిన ఏదైన కాంట్రాక్టుకు, మరియు నిర్దేశింపబడిన అనుభోగహక్కు ఏ పత్రము లేక డిక్రీ ద్వారా అధిరోపింపబడినదో దాని నిబంధనలకు ఈ అధ్యాయములోగల నియమములు లోబడియుండును.

ఆచారగతమైన అనుభోగహక్కుల ప్రసంగతులు.

మరియు, ఏదైన ఆచారగతమైన అనుభోగహక్కు యొక్క ప్రసంగతి అట్టి నియమములకు అసంగతముగా ఉన్నపుడు ఈ అధ్యాయములోనున్నదేదియు అట్టి ప్రసంగతికి భంగము కలిగించదు.

అనుభవించుటతో సంబంధములేని ఉపయోగమునకు అడ్డంకి.

21. సేవ్యసంపత్తిని అనుభవించుటతో సంబంధములేని ఏ ప్రయోజనముకొరకైనను అనుభోగహక్కును ఉపయోగించరాదు.

ఉదాహరణములు.

(ఏ) 'వై' అను క్షేత్రపు సొంతదారుగా 'ఏ' 'బీ'కి చెందిన భూమి మీదుగా 'వై'ని చేరుటకు దారిహక్కు కలిగియున్నాడు. 'వై' క్షేత్రమునకు ఆవల 'ఏ'కు మరొక క్షేత్రము 'జడ్' కలదు. దాని లాభదాయక అనుభవము 'వై' యొక్క లాభదాయక అనుభవము కొరకు ఆవశ్యకము కాదు. 'జడ్' నుండి రాకపోకలకై 'ఏ' ఆ అనుభోగహక్కును ఉపయోగించరాదు.

(బీ) ఒక ఇంటి సొంతదారుగా 'ఏ' దాని నుండి రాకపోకలకు దారిహక్కును కలిగియున్నాడు. ఆ ఇంటికి రాకపోకల కొరకు ఆ హక్కు 'ఏ' ఒక్కనిచే మాత్రమే కాక అతని కుటుంబ సభ్యులు, అతిథులు, కిరాయదారులు, సేవకులు, పనివారు, సందర్శకులు మరియు గిరాకీదార్లచే కూడ ఉపయోగింపబడవచ్చును; ఏలనన ఇది సేవ్య సంపత్తిని అనుభవించుటకు సంబంధించిన ప్రయోజనము. కావున, ఆ ఇంటిని 'ఏ' అద్దెకు ఇచ్చినచో, అద్దె వసూలుచేసికొనుటకును, ఇంటికి మరమ్మత్తులు చేయబడునట్లు చూచుటకును, అతడు ఆ దారిహక్కును ఉపయోగించవచ్చును.

అనుభోగహక్కు వినియోగము, అనుభోగహక్కు వినియోగమును పరిమితము చేయుట.

22. సేవ్య సొంతదారు తన హక్కును అనుసేవి సొంతదారుకు అతి తక్కువ భారము కలుగు విధముగా వినియోగించవలెను; మరియు సేవ్య సొంతదారుకు నష్టము లేకుండ అనుభోగహక్కు వినియోగమును అనుసేవి సంపత్తిలో ఒక నిశ్చిత భాగమునకు పరిమితపరచుటకు వీలున్నపుడు అనుసేవి సొంతదారు కోరికపై అట్టి వినియోగమును అట్లు పరిమితపరచవలెను.

ఉదాహరణములు.

(ఏ) 'బీ'కి చెందిన పొలము మీదుగా 'ఏ'కు దారి హక్కుగలదు. 'ఏ' ఏదో ఒక వివరి నుండి ఆ దారిని ప్రవేశించవలెను, కాని మధ్య నుండి ప్రవేశించరాదు.

(బీ) 'బీ'కి చెందిన చిత్తడి నేలలోని రెల్లును ఇంటికప్పుకై కోసుకొను హక్కును 'ఏ' తన ఇంటికి అనుబద్ధమైనదిగా కలిగియున్నాడు. 'ఏ' తన అనుభోగ హక్కును వినియోగించునపుడు మొక్కలు నాశము కాకుండునట్లుగా గడ్డిని కోయవలెను.

23. 22వ పరిచ్ఛేదపు నిబంధనలకు లోబడి, సేవ్య సొంతదారు, ఆయా సమయములందు అనుభోగహక్కును అనుభవించు రీతిని, స్థలమును మార్చవచ్చును, అయితే తద్వారా అతడు అనుసేవీ సంపత్తిపై ఏదైన అదనపు భారమును మోపరాదు. అనుభవించు రీతిని మార్చు హక్కు.

మినహాయింపు:- ఒక దారిహక్కు గల సేవ్య సొంతదారు, అనుసేవీ సంపత్తిపై ఏదైన అదనపు భారమును మోపనప్పటికిని తన రాకపోకల మార్గమును తన ఇష్టాను సారము మార్చరాదు.

ఉదాహరణములు.

(ఏ) ఒక రంపపు మిల్లు సొంతదారు అయిన 'ఏ' ఆ మిల్లును నడుపుటకు సరిపోవునంత నీటి ప్రవాహమునకు హక్కు కలిగియున్నాడు. అతడు ఆ రంపపు మిల్లును ధాన్యపు మిల్లుగా మార్చుకొనవచ్చును. అయితే, అది అంతే పరిమాణపు నీటితో పనిచేయగలదై యుండవలెను.

(బీ) 'ఏ' తన ఇంటిచూరు నుండి పడు వర్షపు నీటిని 'బీ'కి చెందిన భూమి లోకి వదలుటకు హక్కు కలిగియున్నాడు. 'ఏ' తన ఇంటిచూరును ముందుకు పొడిగించినచో 'బీ' యొక్క భూమిపై మోపబడు భారము అధికమగునెడల అట్లు చూరును ముందుకు పొడిగించుటకు అతనికి హక్కు ఉండదు.

(సీ) 'ఏ' ఒక కాగితపు మిల్లు సొంతదారుగా, ఆ మిల్లులో పేలికలతో కాగితము తయారు చేయుటలో ఉత్పత్తి అయిన మురికి ద్రవమును విడుచుట ద్వారా ఒక జలధారను కలుషితముచేయుటకు హక్కును ఆర్జించును. అతడు క్రొత్త ప్రక్రియ ద్వారా మిల్లులో వెదురుతో కాగితము తయారుచేయుటలో ఉత్పత్తి అయిన తద్విధమైన ద్రవమును విడుచుట ద్వారా ఆ జలధారను కలుషితము చేయవచ్చును. అయితే ఆ కలుషితమును గణనీయముగా ఎక్కువచేయుట గాని దాని స్వభావమును హానికరముగా మార్చుట గాని అతడు చేయరాదు.

(డీ) ఒక తీరస్థ భూమి సొంతదారు అయిన 'ఏ' ఒక జలధారలో రంపపు పొట్టు పడవేయుట ద్వారా ఆ జలధారను కలుషితము చేయుటకు, దిగువ తీరస్థ భూమి సొంతదారులపై చిరకాలానుభవహక్కును ఆర్జించును. దీని మూలముగా ఆ జలధారలో విషపూరిత ద్రవమును వదలి కలుషితము చేయుటకు 'ఏ'కు హక్కు ఉండదు.

24. అనుభోగహక్కు యొక్క సంపూర్ణ అనుభవమును సునిశ్చితము చేయుటకై ఆవశ్యకమగు అన్ని కార్యములను చేయుటకు సేవ్య సొంతదారుకు అనుసేవీ సొంతదారుపై హక్కు ఉండును; కాని అట్టి కార్యములు సేవ్య సొంతదారుకు నష్టము లేకుండ అనుసేవీ సొంతదారుకు సాధ్యమైనంత తక్కువ ఇబ్బంది కలుగునట్టి సమయములోను, అట్టి రీతిగాను చేయబడవలెను; అనుసేవీ సంపత్తికి ఆ కార్యమువలన (ఏదైన) చెరుపు వాటిల్లినచో ఆ చెరుపును సేవ్య సొంతదారు సాధ్యమైనంతమేరకు మరమ్మత్తు చేయవలెను. అనుభవమును సునిశ్చితము చేయుటకై కార్యములు చేయు హక్కు.

అనుభోగహక్కు యొక్క సంపూర్ణ అనుభవమును సునిశ్చితము చేయుటకు ఆవశ్యకమైన కార్యములు చేయు హక్కులు అనుబంధ హక్కులు అనబడును. అనుబంధ హక్కులు.

ఉదాహరణములు.

(ఏ) 'ఏ' తన నీటితొట్టిలోనికి నీరు తీసికొనుటకుగాను 'బీ' కి చెందినభూమిలో గొట్టములు వేయుటకు అనుభోగహక్కు కలిగియున్నాడు. 'ఏ' ఆ గొట్టములను మరమ్మతు చేయుటకొరకు ఆ భూమిలో ప్రవేశించి భూమిని త్రవ్వవచ్చును; కాని అతడు ఆ భూమి ఉపరితలమును పూర్వపు స్థితికి తేవలెను.

(బీ) 'బీ' కి చెందిన భూమి నుండి జలదారిని ఉపయోగించుటకు 'ఏ' అనుభోగ హక్కు కలిగియున్నాడు. ఆ జలదారి కలియు మురుగు కాలువ మార్చబడినది. 'ఏ' 'బీ' కి చెందిన భూమిలో ప్రవేశించి జలదారిని క్రొత్త మురుగు కాలువతో కలుపుటకు గాను మార్పుచేయవచ్చును; అయితే అతడు దాని మూలముగా 'బీ' కి చెందిన భూమిపై ఎట్టి అదనపు భారమును మోపరాదు.

(సీ) ఒక ఇంటి సొంతదారుగా 'ఏ' 'బీ' కి చెందిన భూమి మీదుగా దారి హక్కు కలిగియున్నాడు. ఆ దారి పాడైపోయిన స్థితిలో ఉన్నది లేక ఒక చెట్టు దారికి అడ్డముగా పడిపోయినది. 'ఏ' 'బీ' కి చెందిన ఆ భూమిలో ప్రవేశించి దారిని బాగుచేయవచ్చును లేక చెట్టును అచటి నుండి తొలగించవచ్చును.

(డీ) 'ఏ' ఒక పొలము సొంతదారుగా 'బీ' కి చెందిన భూమిపై దారి హక్కు కలిగియున్నాడు. 'బీ' ఆ దారిని నడచుటకు వీలులేకుండా చేసినాడు. 'ఏ' ఆ దారిని తప్పించి 'బీ' కి చెందిన భూమికి అనుకునియున్న భూమి మీదుగా వెళ్లవచ్చును; అయితే అట్లు తప్పించుట సముచితమైనదైయుండవలెను.

(ఈ) 'ఏ' ఒక ఇంటి సొంతదారుగా 'బీ' కి చెందిన పొలము మీదుగా దారి హక్కు కలిగియున్నాడు. దారిని ఏర్పాటుచేయుటకు 'ఏ' రాళ్లను తొలగించవచ్చును.

(ఎఫ్) 'బీ' కి చెందిన గోడనుండి ఆలంబనమునకు 'ఏ' ఒక అనుభోగహక్కు కలిగియున్నాడు. గోడ కూలిపోయినది, 'ఏ' 'బీ' కి చెందిన భూమిపై ప్రవేశించి గోడకు మరమ్మతు చేయవచ్చును.

(జీ) 'బీ' కి చెందిన జలధారలో ఒక ఆనకట్ట ద్వారా తన భూమిని ముంపు చేయుటకు 'ఏ' అనుభోగహక్కు కలిగియున్నాడు. ఆ ఆనకట్ట వరదలో సగము వరకు కొట్టుకుపోయినది. 'ఏ' 'బీ' కి చెందిన భూమిపై ప్రవేశించి ఆనకట్టను మరమ్మతు చేయవచ్చును.

అనుభోగహక్కుల పరిరక్షణకు ఆవశ్యకమైన ఖర్చులకు దాయిత్వము.

25. అనుభోగహక్కు ఉపయోగము లేక పరిరక్షణ కొరకు ఆవశ్యకమైన నిర్మాణములను కట్టుటలో లేక మరమ్మతులు చేయుటలో లేక మరేదైన కార్యము చేయుటలో అయిన ఖర్చులను సేవ్య సొంతదారు భరించవలెను.

మరమ్మతు చేయనందువలన కలిగిన చెరుపుకు దాయిత్వము.

26. అనుభోగహక్కు ఒక కృతక నిర్మాణము ద్వారా అనుభవింపబడునెడల అట్టి నిర్మాణమునకు మరమ్మతు చేయనందువలన అనుసేవి సంపత్తికి కలుగు ఏదైన చెరుపుకుగాను పరిహారమును సేవ్య సొంతదారు చెల్లించవలసియుండును.

అనుసేవి సొంతదారు ఏదైన చేయుటకు బద్ధుడు కాడు.

27. సేవ్యసంపత్తి మేలుకొరకు ఏదైన చేయుటకు అనుసేవి సొంతదారు బద్ధుడుకాడు. అనుభోగహక్కు అనుభవమునకు అనుగుణముగా ఏ విధముగానైనను అతడు, అనుసేవిసంపత్తిని ఉపయోగించుటకు సేవ్య సొంతదారుపై హక్కు కలిగి యుండును; కాని అనుభోగహక్కును పరిమితపరచునట్టి లేక దాని వినియోగ సౌకర్యమును తగ్గించునట్టి ఏ కార్యమునైనను అతడు చేయరాదు.

ఉదాహరణములు.

(ఏ) 'బీ' కి చెందిన భూమిలో నుండి నీటిని తీసికొనిపోవుటకును, మురుగును పారించుటకును ఒకఇంటి సొంతదారుగా 'ఏ' హక్కుకలిగియున్నాడు. జలమార్గమును

బాగుచేయుటకు గాని మురుగు కాలువను శుభ్రము చేయుటకుగాని అనుసేవి నొంతదారుగా 'బీ' బద్ధుడుకాడు.

(బీ) ఒక పొలము నొంతదారుగా 'ఏ' తన భూమిలో నుండి 'బీ'కి దారి హక్కు ఇచ్చును. ఆ దారిన పెరుగు గడ్డిలో, 'బీ'కి గల దారి హక్కుకు ఆటంకము కలుగకుండ 'ఏ' తన పశువులను మేపుకొనవచ్చును. కాని అతడు తన భూమి చివరలో ఒక గోడను, 'బీ' దానిని దాటి వెళ్ళకుండ చేయునట్లుగా నిర్మించుటగాని, హక్కు వినియోగ సౌలభ్యమును అది ఈయబడిన తేదీన ఉన్నదానికంటె తగ్గించునట్లుగా దారిని ఇరుకుచేయరాదు.

(సీ) 'ఏ' తన ఇంటి విషయములో 'బీ'కి చెందిన గోడనుండి ఆలంబనమునకు అనుభోగహక్కు కలిగియున్నాడు. అనుసేవి నొంతదారుగా 'బీ' ఆ గోడను కూలకుండ ఉంచుటకును, మరమ్మతుచేయుటకును బద్ధుడుకాడు, కాని ఆ గోడను కూలగొట్టరాదు లేక ఆవశ్యకమైన ఆలంబము లేకుండ పోవునట్లు దుర్బలపరచరాదు.

(డీ) 'ఏ' తన మిల్లు విషయములో 'బీ'కి చెందిన భూమిలో నుండి జలమార్గమునకు హక్కు కలిగియున్నాడు. జలమార్గమును ఆటంకపరచునట్లుగ 'బీ' కొయ్యలు పాతరాదు.

(ఈ) 'ఏ' తన ఇంటి విషయములో 'బీ'కి చెందిన భూమి మీదుగా వచ్చు కొంత వెలుతురుకు హక్కు కలిగియున్నాడు. అంత వెలుతురు వచ్చుటకు ఆటంకము కలుగునట్లుగా కిటికీలకు అడ్డముగా 'బీ' మొక్కలు నాటరాదు.

28. అనుభోగహక్కుల విస్తృతి మరియు వాటిని అనుభవించు పద్ధతి విషయములో ఈ క్రింది నిబంధనలు అమలగును:— అనుభోగహక్కుల విస్తృతి.

ఆవశ్యక అనుభోగహక్కు, ఆ అనుభోగహక్కు అధిరోపింపబడినపుడు ఉన్నట్లుగా ఆవశ్యకత ఉండునంతకాలము అంతమేరకు ఉండును. ఆవశ్యక అనుభోగహక్కు.

ఏదేని అనుభోగహక్కు విస్తృతిని, దానిని అనుభవించు పద్ధతిని పక్షకార్లకు ఉండగల ఉద్దేశమును బట్టియు, ఆ హక్కు అధిరోపింపబడిన లేక ఆర్జింపబడిన ప్రయోజనమునుబట్టియు నియతము చేయవలెను. ఇతర అనుభోగ హక్కులు.

అట్టి ఉద్దేశము మరియు ప్రయోజనము విషయములో సాక్ష్యములేనపుడు—

(ఏ) ఏదైన ఒక రకపు దారి హక్కులో మరేదైన రకపు దారిహక్కు చేరియుండదు; దారిహక్కు.

(బీ) ఒక కిటికీ, దర్వాజ, లేక ఇతర ద్వారముగుండా వచ్చు వెలుతురు, లేక గాలిక్కై ఒక మరణ శాసనపత్రము ద్వారా గాని మరణ శాసనము కానట్టి పత్రము ద్వారా గాని అధిరోపింపబడిన హక్కు యొక్క విస్తృతి, ఆ మరణ శాసనకర్త చనిపోయి నపుడు లేక మరణశాసనము కానట్టి పత్రము వ్రాయబడినపుడు ద్వారములోనికి వచ్చు చుండినంత వెలుతురు, లేక అంతగాలియై యుండును. అనుదానము ద్వారా ఆర్జించబడినట్టి వెలుతురుకు లేక గాలికి హక్కు.

(సీ) ఒక కిటికీ, దర్వాజ, లేక ఇతర ద్వారము గుండా వెలుతురు లేక గాలిక్కై కలిగిన చిరకాలానుభవ హక్కుయొక్క విస్తృతి, అది ఉపయోగించబడిన ప్రయోజనములతో నిమిత్తము లేకుండ, మొత్తము చిరకాలానుభవ కాలములో ఆ ద్వారములోనికి మామూలుగా వచ్చుచుండినంత వెలుతురు లేక గాలియైయుండును. వెలుతురుకు లేక గాలికి చిరకాలానుభవ హక్కు.

(డీ) గాలిని లేక నీటిని కలుషితము చేయుటకు చిరకాలానుభవము ద్వారా కలిగిన హక్కు యొక్క విస్తృతి, ఉపయోగించిన ఏ కాలావధి ముగిసిన మీదట ఆ హక్కు ఏర్పడినదో ఆ కాలావధి ప్రారంభమున గల కాలుష్యము యొక్క విస్తృతియంత యుండును; మరియు గాలిని లేక నీటిని కలుషితము చేయుటకు చిరకాలానుభవ హక్కు.

ఇతర చిరకాలానుభవ హక్కులు. (ఈ) ప్రతి ఇతర చిరకాలానుభవ హక్కు యొక్క విస్తృతి మరియు దానిని అనుభవించు పద్ధతి, ఆ హక్కును మామూలుగా ఉపయోగించుకొనుటనుబట్టి నిర్ధారణ చేయబడవలెను.

అనుభోగహక్కు పెరుగుదల. 29. సేవ్యసంపత్తికి కేవలము మార్పు, లేక చేర్పుచేయుట ద్వారా మాత్రమే సేవ్య సొంతదారు అనుభోగహక్కును గణనీయముగా పెంచుటకు వీలులేదు.

ఒక అనుభోగహక్కు, దాని విస్తృతి, సేవ్యసంపత్తి విస్తీర్ణమునకు అనుపాతికముగా ఉండునట్లుగా అనుదానము ద్వారా లేక మరణశాసనము ద్వారా ఈయబడిన యెడల, సేవ్యసంపత్తి ఒండ్రుమెరకవేసి పెరిగినచో దానికి అనుపాతికముగా అనుభోగ హక్కు పెరుగును; సేవ్యసంపత్తి కోతబడి ద్వారా తగ్గినచో దానికి అనుపాతికముగా అనుభోగహక్కు తగ్గును.

పైన చెప్పినట్లు తప్ప, సేవ్యసంపత్తి యొక్క లేక అనుసేవీసంపత్తి యొక్క విస్తీర్ణములో కలుగు ఏదైన మార్పు వలన ఏ అనుభోగహక్కు గాని మార్పుచెందదు.

ఉదాహరణములు.

(ఏ) ఒక మిల్లు సొంతదారు అయిన 'ఏ' ఒక జలధార నీటిలో కొంత భాగమును తన మిల్లుకు మళ్లించుకొనుటకు చిరకాలానుభవ హక్కు ఆర్జించినాడు. 'ఏ' తన మిల్లు యంత్రములను మార్చును. తద్వారా అతడు నీటిని మళ్లించుటకు తనకు గల హక్కును పెంచుకొనుటకు వీలులేదు.

(బీ) కొంత మలిన పదార్థమును జలధారలోనికి వదలునట్టి ఒక వినిర్మాణమును ఆ జలధార యొక్క గట్లపై సాగించుట ద్వారా 'ఏ' ఆ జలధారను కలుషితము చేయుటకు అనుభోగహక్కు ఆర్జించినాడు. 'ఏ' తన పనులను విస్తృతపరచుట వలన ఆ వదలబడు మలిన పదార్థము పెరుగును. అట్టి పెరుగుదల మూలముగ కలిగిన హానికి దిగువ తీరస్థ భూమి సొంతదారులకు అతడు ఉత్తరదాయి అగును.

(సీ) ఒక క్షేత్రపు సొంతదారుగా 'ఏ' తన క్షేత్రమునకు ఎరువు వేసికొనుటకు గాను 'బీ'కి చెందిన భూమిపైగల చెట్లనుండి రాలిన ఆకులను తీసికొను హక్కు కలిగియున్నాడు. 'ఏ' ఒక పొలమును కొని తన క్షేత్రములో కలుపుకొనును. తద్వారా, ఈ పొలమునకు ఎరువుకుగాను ఆకులు తీసికొనుటకు 'ఏ'కు హక్కు ఉండదు.

సేవ్యసంపత్తి పంపకము. 30. సేవ్యసంపత్తి ఇద్దరు లేక అంతకెక్కువ మంది వ్యక్తుల మధ్య విభజింపబడిన యెడల, అనుభోగహక్కు, ప్రతి వాటాకు అనుబద్ధమగును; కాని అనుసేవీ సంపత్తిపై భారమును గణనీయముగా పెంచకూడదు: అయితే, అట్లు అనుబద్ధమగుట, ఆ విభజనకు పత్రము, డిక్రీ లేక రెవిన్యూ చర్య ఏదైన ఉన్నచో దేని క్రింద విభజన జరిగినదో ఆ పత్రము, డిక్రీ, లేక రెవిన్యూ చర్య యొక్క నిబంధనలకు, మరియు చిరకాలానుభవ హక్కుల విషయములో చిరకాలానుభవ కాలావధిలో ఉపయోగించుకొనుటకు అనుగుణముగా ఉండవలెను.

ఉదాహరణములు.

(ఏ) ఒక ప్రత్యేక బాటలో దారిహక్కు అనుబద్ధమైయున్న ఒక ఇల్లు రెండు భాగములుగా విభజింపబడి అందులో ఒక భాగము 'ఏ'కు, మరొక భాగము 'బీ'కి ఈయబడినది. వీరిలో ప్రతి ఒక్కరు తన భాగము విషయములో ఆ బాటలోనే దారిహక్కు కలిగియుందురు.

(బీ) దినమునకు ఏబది బాల్చీలమేరకు ఒక బావినుండి నీరు తోడుకొనుటకు హక్కు అనుబద్ధమైయున్న ఒక ఇల్లు రెండు వేరువేరు సంపత్తులుగా విభజింపబడి, అందులో ఒకటి 'ఏ'కు మరొకటి 'బీ'కి ఈయబడినవి. 'ఏ' మరియు 'బీ'లలో ప్రతి ఒక్కడు తన సంపత్తి విషయములో బావినుండి దినమునకు ఏబది బాల్చీల నీరు తోడుకొనుటకు హక్కు కలిగియుందురు. కాని వారు ఉభయులు తోడుకొను నీరు రోజుకు ఏబది బాల్చీలకు మించరాదు.

(సీ) తన ఇల్లు విషయములో వెలుతురుకు అనుభోగహక్కు కలిగియున్న 'ఏ' ఆ ఇంటిని మూడు వేరువేరు సంపత్తులుగా విభజించినాడు. వీటిలో ప్రతి ఒక్కటి పూర్వము వలెనే దాని కిటికీలను, వాటికి ఎట్టి ఆటంకము కలిగించబడకుండ, ఉంచుకొను హక్కు కలిగియుండును.

*మితిమీరి ఉపయోగించుటను ఆటంకపరచుట.*

31. అనుభోగహక్కు మితిమీరి ఉపయోగింపబడిన సందర్భములో, అనుసేవీ సొంతదారు తాను హక్కు కలిగియున్న మరేమైన ఇతర పరిహారములకు భంగము లేకుండా, అట్టి ఉపయోగించుటను ఆటంకపరచవచ్చును, కాని అనుసేవీసంపత్తిపై మాత్రమే అట్లు చేయవచ్చును:

అయితే అట్టి ఆటంకము వలన అనుభోగహక్కును శాసనసమ్మతముగా అనుభవించుటకు భంగము కలుగునపుడు, అట్టి మితిమీరి ఉపయోగించుటను ఆటంక పరచుటకు వీలులేదు.

ఉదాహరణము.

ఒక్కొక్కటి ఆరు అడుగుల ఎత్తు, నాలుగు అడుగుల వెడల్పుగల నాలుగు కిటికీలకు 'బీ'కి చెందిన భూమిమీదుగా నిరాటంకముగా వెలుతురు పొందు హక్కు కలిగియున్న 'ఏ', ఆ కిటికీల సైజును, సంఖ్యను పెంచును. పాత కిటికీల్లకు పోయెడు వెలుతురును ఆటంకపరచకుండా క్రొత్త కిటికీలకు పోయెడు వెలుతురును ఆటంకపరచుట సాధ్యముకాదు. మితిమీరి ఉపయోగించుటను 'బీ' ఆటంకపరచుటకు వీలులేదు.

## అధ్యాయము 4.

## అనుభోగహక్కులకు విఘ్నము.

*నిర్విఘ్నముగా అనుభవించుటకు హక్కు.*

32. సేవ్యసంపత్తి సొంతదారుకు లేక ఆక్రమణదారుకు, ఎవరేని ఇతర వ్యక్తిచే విఘ్నము కలుగకుండ అనుభోహక్కును అనుభవించు హక్కు ఉండును.

ఉదాహరణము.

'ఏ' ఒక ఇంటి సొంతదారుగా 'బీ'కి చెందిన భూమి మీదుగా దారిహక్కు కలిగియున్నాడు. 'సీ' 'బీ'కి చెందిన భూమిపై శాసనవిరుద్ధముగా ప్రవేశించి 'ఏ'కు గల దారిహక్కును ఆటంకపరచును. ప్రవేశించినందుకు కాకుండ ఆటంకపరచినందుకు 'ఏ' 'సీ'పై నష్టపరిహారమునకు దావా వేయవచ్చును.

*అనుభోగహక్కుకు విఘ్నము కలిగించినందుకు దావా.*

33. సేవ్యసంపత్తిలో ఏదైన హితముగల సొంతదారు, లేక అట్టి సంపత్తి ఆక్రమణదారు, అనుభోగహక్కు యొక్క లేక దాని అనుబంధ హక్కుయొక్క విఘ్నమునకై నష్టపరిహారమునకు దావా వేయవచ్చును: అయితే ఆ విఘ్నము వలన వాదికి వాస్తవముగా గణనీయమైన చెరుపు కలిగియుండవలెను.

<u>విశదీకరణము 1</u>:- అనుభోగహక్కుగలదనుటకు ఉన్న సాక్ష్యమునకు భంగము కలిగించుట ద్వారా లేక సేవ్యసంపత్తి విలువను అధికముగా తగ్గించుట ద్వారా వాదికి బహుశః హాని కలిగించగల ఏదైన కార్యము చేయుట ఈ పరిచ్ఛేదము యొక్కయు, 34వ పరిచ్ఛేదము యొక్కయు భావములో గణనీయమైన చెరుపు అగును.

విశదీకరణము 2:- విఘ్నపరచబడిన అనుభోగహక్కు, ఒక ఇంటిలోని ద్వారముల గుండా నిరాటంకముగా వచ్చు వెలుతురుకు హక్కు అయిన యెడల, అది మొదటి విశదీకరణము క్రిందికి వచ్చునదైననే తప్ప, లేక వాది యొక్క శారీరక సౌఖ్యమునకు అధికముగా భంగము కలిగించునదైననే తప్ప లేక దావా వేయుటకు పూర్వము అతడు చేయుచుండినట్లుగనే లాభదాయకముగా సేవ్యసంపత్తిలో అతని మామూలు వర్తకమును సాగించకుండ చేయునదైననే తప్ప, ఎట్టి చెరుపైయైనను ఈ పరిచ్ఛేదపు భావములో గణనీయమైనది కాదు.

విశదీకరణము 3:- విఘ్నపరచబడిన అనుభోగహక్కు, ఒక ఇంటిలోని ద్వారముల గుండా నిరాటంకముగా వచ్చు గాలికి హక్కు అయినయెడల, చెరుపు వాది ఆరోగ్యమునకు హానికరమైనది కానప్పటికిని, అది అతని శారీరక సౌఖ్యమునకు అధికముగా భంగము కలిగించునదైనచో, ఈ పరిచ్ఛేదపు భావములో ఆ చెరుపు గణనీయమైనదగును.

## ఉదాహరణములు.

(ఏ) 'సీ'కి చెందిన ఒక ఇంటి అద్దెదారుగా 'బీ' బాటహక్కు కలిగియున్న మార్గములో 'ఏ' ఒక శాశ్వత అటంకమును కలిగించినాడు. అది ఆ అనుభోగహక్కుకై 'సీ'కి గల ఉత్తరభోగహక్కును గూర్చిన సాక్ష్యమునకు భంగము కలిగించవచ్చును. కాబట్టి ఇది 'సీ'కి గణనీయమైన చెరుపు.

(బీ) 'ఏ' ఒక ఇంటి సొంతదారుగా 'బీ'కి చెందిన ఇంటికి ఒక ప్రక్కనుండి నడచుటకు హక్కు కలిగియున్నాడు. 'బీ' ఒక వరండాను నేలనుండి సుమారుగా ఆ దారిపైకి పది అడుగుల ఎత్తు నిర్మించినాడు. దాని మూలముగా ఆ దారిన నడచు పాదచారులకు ఎట్టి ఇబ్బంది కలుగదు. ఇది 'ఏ'కు గణనీయమైన చెరుపుకాదు.

ఆలంబమును తొలగించినందుకు వ్యాజ్య కారణము ఎప్పుడు ఏర్పడును.

34. సేవ్య సొంతదారుకు హక్కుగల ఆలంబనాధారమును తొలగించుటవలన, వాస్తవముగా గణనీయమైన చెరుపు కలిగిననే తప్ప మరియు అంతవరకు నష్ట పరిహారమును రాబట్టుకొనుటకు హక్కు కలుగదు.

విఘ్నమును అవరోధించుటకు వ్యాదేశము.

35. నిర్దిష్టపరిహార చట్టము, 1877 [1](1877 లోని 1వ కేంద్ర చట్టము)లో 52 నుండి 57 వరకు (ఈ రెంటిని కలుపుకొని) గల పరిచ్ఛేదముల నిబంధనలకు లోబడి, అనుభోగహక్కును విఘ్నపరచుటను అవరోధించుటకై వ్యాదేశమును, ఈ క్రింది పరిస్థితులలో, అనగా-

(ఏ) అనుభోగహక్కు వాస్తవముగా విఘ్నపరచబడినచో - అట్టి విఘ్నమునకై ఈ అధ్యాయము క్రింద నష్టపరిహారము రాబట్టుకొనదగియున్నప్పుడు;

(బీ) విఘ్నము కలుగునని బెదిరించుట లేక అట్టి విఘ్నము కలిగించుటకు ఉద్దేశించుట మాత్రమే సంభవించినచో - బెదిరించబడిన లేక ఉద్దేశింపబడిన కార్యము చేయబడినచో అనుభోగహక్కుకు తప్పక భంగము కలుగునపుడు-

ఈయవచ్చును.

అనుభోగహక్కుకు కలిగిన ఆటంకమును తొలగించుట.

36. 24వ పరిచ్ఛేదపు నిబంధనలు ఉన్నప్పటికిని, అనుభోగహక్కుకు కలిగిన అక్రమ ఆటంకమును, సేవ్య సొంతదారు తానే స్వయముగా తొలగించరాదు.

## అధ్యాయము 5.

## అనుభోగహక్కులు అంతరించుట, తాత్కాలిక నిలిపివేత, పునరుద్ధరణ.

అనుసేవే సొంత దారు హక్కు రద్దగుట మూలముగా అంతరించుట.

37. ఏదేని అనుభోగహక్కు, అధిరోపణకు పూర్వపుదైన కారణము వలన, ఆ అనుభోగహక్కును అధిరోపించిన వ్యక్తికి అనుసేవీసంపత్తిలో హక్కు ఏదియు లేకుండ పోయినపుడు, ఆ అనుభోగహక్కు అంతరించును.

---

1. ఇపుడు నిర్దిష్టపరిహార చట్టము, 1963ను చూడుము.

మినహాయింపు:- 10వ పరిచ్ఛేదము ననుసరించి శాసనసమ్మతముగా తాకట్టు కర్తచే అధిరోపింపబడిన అనుభోగహక్కుకు ఈ పరిచ్ఛేదములోనున్నదేదియు వర్తించదు.

ఉదాహరణములు.

(ఏ) 'సీ'ని వివాహమాడరాదనే షరతుపై 'బీ'కి 'ఏ' సుల్తానుపూరును అంతరణ చేయును. సుల్తానుపూరుపై 'బీ' ఒక అనుభోగహక్కును అధిరోపించును. అటు తరువాత 'బీ' 'సీ'ని వివాహము చేసికొనును. సుల్తానుపూరులో 'బీ'కి గల హితము అంతమగును. దానితో అనుభోగహక్కు అంతరించును.

(బీ) 1860లో 'ఏ' సుల్తానుపూరును లీజు తేదీ నుండి ముప్పది సంవత్సరముల వరకు 'బీ'కి లీజుకు ఇచ్చినాడు. 1861లో 'బీ' ఆ భూమిపై 'సీ' పక్షముగా ఒక అనుభోగహక్కును అధిరోపించును. 'సీ' ఆ అనుభోగహక్కును శాంతి యుతముగను, బాహాటముగను అనుభోగహక్కుగను ఇరువది తొమ్మిది సంవత్సరముల పాటు నిరంతరాయముగ అనుభవించును. అటుపై సుల్తానుపూరులో 'బీ'కి గల హితము అంతమగును. దానితో 'సీ'కి గల అనుభోగహక్కు అంతమగును.

(సీ) 'సీ' యొక్క కౌలుదార్లు అయిన 'ఏ' మరియు 'బీ' అనువారు తమ తమ కమతములలో శాశ్వత అంతరణీయ హితములు కలిగియున్నారు. 'బీ'కి చెందిన భూమికి నీటిపారుదల నిమిత్తము ఒక చెరువు నుండి నీటిని తీసికొనుటకు 'ఏ' తన కమతముపై అనుభోగహక్కు అధిరోపించును. ఆ అనుభోగహక్కును 'బీ' ఇరువది సంవత్సరములపాటు అనుభవించును. ఆ తరువాత 'ఏ' చెల్లించవలసిన మక్తా బకాయపడి అతని హితము విక్రయింపబడును. 'బీ'కి గల అనుభోగహక్కు అంతరించును.

(డీ) 'ఏ' సుల్తానుపూరును 'బీ'కి తాకట్టుపెట్టి 10వ పరిచ్ఛేదపు నిబంధనల ప్రకారము ఆ భూమిపై 'సీ' పక్షముగా ఒక అనుభోగహక్కును శాసనసమ్మతముగా అధిరోపించును. తాకట్టు ఋణమును తీర్చుటకై ఆ భూమి 'డీ'కి విక్రయింపబడినది. దాని మూలముగా అనుభోగహక్కు అంతరించదు.

38. ఏదేని అనుభోగహక్కును, సేవ్య సొంతదారు, అభివ్యక్తముగగాని గర్భితముగగాని, అనుసేవి సొంతదారుకు అనుకూలముగ నిర్మోచనము చేసినపుడు, ఆ అనుభోగహక్కు అంతరించును. నిర్మోచనము ద్వారా అంతరించుట.

సేవ్యసంపత్తిని సేవ్య సొంతదారు అన్యాక్రాంతము చేయదగు పరిస్థితులలోను, అంతమేరకును మాత్రమే అట్టి నిర్మోచనము చేయబడవచ్చును.

అనుసేవిసంపత్తిలోని ఒక భాగమునకు మాత్రమే అనుభోగహక్కు నిర్మోచనము చేయబడవచ్చును.

విశదీకరణము 1:- ఈ క్రింది పరిస్థితులలో, అనగా-

(ఏ) సేవ్య సొంతదారు ఏదేని అనుభోగహక్కును, భవిష్యత్తులో అనుభవించ కుండ నిరోధించు పరిణామము అవశ్యముగా ఏర్పడునట్టి ఒక శాశ్వతమైనట్టి కార్యము అనుసేవిసంపత్తిపై చేయబడుటకు సేవ్య సొంతదారు అభివ్యక్తముగా ప్రాధికార మొసగగా అట్టి ప్రాధికారము ననుసరించి అట్టి కార్యముచేయబడిన యెడల,

(బీ) సేవ్యసొంతదారు ఏదేని అనుభోగహక్కును భవిష్యత్తులో అనుభవించ కుండుటకు ఉద్దేశించినట్లు వ్యక్తము చేయునట్టి శాశ్వతమైన ఏదేని మార్పు సేవ్య సంపత్తిలో చేయబడిన యెడల,

ఆ అనుభోగహక్కు గర్భితముగా నిర్మోచనము చేయబడినదగును.

<u>విశదీకరణము 2</u>:- అనుభోగహక్కును ఉపయోగించకుండుట మాత్రమే ఈ పరిచ్ఛేదపు భావములో గర్భిత నిర్మోచనము కాదు.

<u>ఉదాహరణములు</u>.

(ఏ) ఒక అనుభోగహక్కు అనుబద్ధమైయున్న ఇంటికి 'ఏ' 'బీ' 'సీ'లు తోటి-సొంతదారులు. 'బీ' 'సీ'ల సమ్మతి లేకుండనే 'ఏ' ఆ అనుభోగహక్కును నిర్మోచనము చేయును. ఈ నిర్మోచనము 'ఏ' మరియు అతని శాసనిక ప్రతినిధిపై మాత్రమే ప్రభావము కలిగియుండును.

(బీ) 'బీ' అతని ఇంటిని లాభదాయకముగా అనుభవించుటకొరకు 'ఏ' తన భూమి మీదుగా అతనికి అనుభోగహక్కు ఇచ్చును. 'బీ' ఆ ఇంటిని 'సీ'కి హస్తాంతరణ చేయును. అటుపై 'బీ' ఆ అనుభోగహక్కును నిర్మోచనము చేసినట్లు తెలుపును. ఆ నిర్మోచనము ప్రభావరహితమైనది.

(సీ) తన ఇంటి చూరు నీటిని 'బీ' దొడ్డిలోనికి వదలు హక్కు కలిగియున్న 'ఏ' అట్లు వదలుటకు ఆటంకము కలిగించునంత ఎత్తువరకు 'బీ' దొడ్డిలో నిర్మాణము చేయుటకు 'బీ'కి అభివ్యక్తముగా ప్రాధికారము ఇచ్చును. ఆ ప్రకారము 'బీ' నిర్మాణము చేయును. ఆ ఆటంకము మేరకు 'ఏ'కు గల అనుభోగహక్కు అంతరించును.

(డీ) ఒక కిటికీ ద్వారా వెలుతురుకు అనుభోగహక్కు కలిగియున్న 'ఏ' ఆ అనుభోగహక్కును శాశ్వతముగా త్యజించుకొను ఉద్దేశము వ్యక్తమగునట్లు ఆ కిటికీని ఇటుకలు మరియు సున్నముతో మూసివేయును. ఆ అనుభోగహక్కు గర్భితముగా నిర్మోచనము చేయబడినదగును.

(ఈ) ముందుకు పొడచుకొని ఉన్న తన ఇంటికప్పు చూరునీళ్లు 'బీ'కి చెందిన భూమిపైపడు అనుభోగహక్కును అనుభవించుచున్న 'ఏ' వాన నీటిని మరొక మార్గమునకు మళ్లించి 'సీ'కి చెందిన భూమిపై వదలునట్లు ఇంటికప్పును శాశ్వతముగా మార్చివేయును. ఆ అనుభోగహక్కు గర్భితముగా నిర్మోచనము చేయబడినదగును.

ప్రతిసంహరణము ద్వారా అంతరించుట.

39. అనుసేవీ సొంతదారు అనుభోగహక్కును, ఆ విషయములో ఏర్పాటుచేయబడిన అధికారమును వినియోగించి ప్రతిసంహరించుకొనినపుడు, ఆ అనుభోగహక్కు అంతరించును.

పరిమిత కాలావధి ముగిసినమీదట లేక రద్దుచేయు షరతు నెరవేరినమీదట అంతరించుట.

40. అనుభోగహక్కు ఒక పరిమిత కాలావధి వరకు అధిరోపింపబడి ఆ కాలావధి ముగిసినయెడల, లేక ఒక నిర్దిష్ట కార్యమును నిర్వర్తించినమీదట లేక నిర్వర్తించని పక్షములో అది ప్రభావశూన్యమగునను షరతుపై ఆర్జింపబడి, ఆ షరతు నెరవేరినయెడల, ఆ అనుభోగహక్కు అంతరించును.

ఆవశ్యకత సమాప్తమైన మీదట అంతరించుట.

41. ఆవశ్యకత సమాప్తమైన మీదట ఆవశ్యక అనుభోగహక్కు అంతరించును.

<u>ఉదాహరణము</u>.

'బీ'కి 'ఏ' ఒక పొలమును ఇచ్చినాడు. ఆ పొలమునకు వెళ్లుటకు దానికి అనుకుని ఉన్నట్టి 'ఏ'కు చెందిన భూమి మీదుగా తప్ప వేరు మార్గములేదు. ఆ భూమిలోని ఒక భాగమును 'బీ' ఆ తరువాత కొనును. ఈ భాగము నుండి 'బీ' తన పొలమునకు పోవచ్చును 'ఏ'కు చెందిన భూమి మీదుగా 'బీ' ఆర్జించినట్టి దారి హక్కు అంతరించును.

42. ఏదేని అనుభోగహక్కు ఎప్పుడైనను, ఏ పరిస్థితులలోనైనను సేవ్య సొంతదారుకు లాభదాయకముగ ఉండజాలనిదైనపుడు ఆ అనుభోగహక్కు అంతరించును.

నిరుపయోగమైన అనుభోగహక్కు అంతరించుట.

43. సేవ్యసంపత్తిలో శాశ్వతమైన ఏదేని మార్పువలన, అనుసేవీసంపత్తిపై భారము అధికముగా పెరిగిపోయి అనుభోగహక్కు యొక్క శాసనసమ్మత అనుభవమునకు ఆటంకము కలిగించకుండ అనుసేవీ సొంతదారుచే ఆ భారము తగ్గింపబడజాలనిదైనచో-

సేవ్యసంపత్తిలో శాశ్వతమైన మార్పువలన అంతరించుట.

(ఏ) అనుభోగహక్కును ఎంతమేరకు ఉపయోగించినను సేవ్యసంపత్తి లాభదాయక అనుభవముకొరకు అది ఉద్దేశింపబడిననే తప్ప; లేక

(బీ) ఆ మార్పు ద్వారా అనుసేవీ సొంతదారుకు కలిగిన హాని వివేకముగల ఏ వ్యక్తియు ఫిర్యాదు చేయకుండునంతటి స్వల్పమైనదైననే తప్ప; లేక

(సీ) ఆ అనుభోగహక్కు ఆవశ్యక అనుభోగహక్కు అయిననే తప్ప

ఆ అనుభోగహక్కు అంతరించును:

సేవ్యసంపత్తి ఆలంబనమునకై సేవ్య సొంతదారుకు హక్కు కలిగించు అనుభోగహక్కుకు ఈ పరిచ్ఛేదములోనున్న దేదియు వర్తించునని భావించరాదు.

44. సేవ్య సొంతదారు అనుభోగహక్కును ఇక ఎంత మాత్రము అనుభవించ జాలనట్లుగా, మహత్తర శక్తివలన అనుసేవీసంపత్తి శాశ్వతముగా మార్పుచెందినయెడల, ఆ అనుభోగహక్కు అంతరించును:

మహత్తర శక్తి వలన అనుసేవీ సంపత్తి శాశ్వతముగా మార్పుచెందిన మీదట అంతరించుట.

అయితే ఒక ఆవశ్యకమైన దారి మహత్తర శక్తివలన నాశనము అయినయెడల అనుసేవీసంపత్తిపై మరొక దారికి సేవ్య సొంతదారుకు హక్కు ఉండును; అట్టి దారికి 14వ పరిచ్ఛేదపు నిబంధనలు వర్తించును.

ఉదాహరణములు.

(ఏ) 'ఏ'కు చెందిన భూమిలోనుండి పోవు నదిలో చేపలు పట్టుకొను హక్కును ఒక ఇంటి సొంతదారుగా 'బీ'కి 'ఏ' ఇచ్చును. నదియొక్క ప్రవాహ మార్గము శాశ్వతముగా మారి 'సీ'కి చెందిన భూమిలో నుండి పోవును. 'బీ'కి గల అనుభోగ హక్కు అంతరించును.

(బీ) 'ఏ'కు దారిహక్కు గల ఒక బాటకు చేరుమార్గము భూకంపము వలన శాశ్వతముగా లేకుండపోయినది. 'ఏ'కు గల హక్కు అంతరించును.

45. సేవ్యసంపత్తి గాని అనుసేవీసంపత్తి గాని పూర్తిగా నాశమైనపుడు ఆ అనుభోగహక్కు అంతరించును.

రెంటిలో ఒక సంపత్తి నాశమగుట వలన అంతరించుట.

ఉదాహరణము.

సముద్ర తీరముననున్న కొండ ప్రక్కనుండి పోవు రోడ్డుపై 'ఏ'కు దారిహక్కు కలదు. సముద్రము శాశ్వతముగా ముందుకు చొచ్చుకొని వచ్చినందువలన రోడ్డు కొట్టుకొనిపోయినది. 'ఏ'కు గల అనుభోగహక్కు అంతరించును.

46. ఒకే వ్యక్తి సేవ్య మరియు అనుసేవీసంపత్తుల సంపూర్ణ స్వామ్యమునకు హక్కుదారైనపుడు, అనుభోగహక్కు అంతరించును.

స్వామిత్వము ఒకరిదే అయిపోయినందువలన అంతరించుట.

<u>ఉదాహరణములు.</u>

(ఏ) ఒక ఇంటి సొంతదారుగా 'ఏ'కు, 'బీ'కి చెందిన పొలములో నుండి దారి హక్కు కలదు. 'ఏ'తన ఇంటిని, 'బీ' తన పొలమును 'సీ'కి తాకట్టుపెట్టుదురు. ఆ తరువాత ఆ రెండు తాకట్టులను 'సీ' పురోబంధన చేయించుకొని ఇల్లు, పొలము ఈ రెంటికిని సంపూర్ణ సొంతదారు అయినాడు. ఆ దారిహక్కు అంతరించును.

(బీ) సేవ్య సొంతదారు అనుసేవిసంపత్తిలో ఒక భాగమును మాత్రమే ఆర్జించును; 41వ పరిచ్ఛేదములో ఉదహరింపబడిన సందర్భములో తప్ప అనుభోగ హక్కు అంతరించదు.

(సీ) అనుసేవి సొంతదారు, సేవ్య సంపత్తిని అన్యవ్యక్తికి సంబంధించి ఆర్జించును. అనుభోగహక్కు అంతరించదు.

(డీ) రెండు వేరువేరు సేవ్యసంపత్తుల వేరువేరు సొంతదారులు ఆ రెండు వేరు వేరు భూములకు గల అనుసేవిసంపత్తిని సంయుక్తముగా ఆర్జింతురు. ఆ అనుభోగ హక్కులు అంతరించవు.

(ఈ) సేవ్యసంపత్తి యొక్క సంయుక్త సొంతదారులు అనుసేవిసంపత్తిని సంయుక్తముగా ఆర్జింతురు. అనుభోగహక్కు అంతరించును.

(ఎఫ్) ఒకే సేవ్యసంపత్తి యొక్క లాభదాయక అనుభవము కొరకు రెండు అనుసేవిసంపత్తులపై ఒకే దారిహక్కు కలదు. అనుసేవి సంపత్తులలో ఒక దానిని మాత్రమే సేవ్య సొంతదారు ఆర్జించును. అనుభోగహక్కు అంతరించదు.

(జీ) 'బీ'కి చెందిన రోడ్డుపై 'ఏ'కు దారిహక్కు కలదు. 'బీ' ఆ రోడ్డును ప్రజలకు అంకితము చేయును. 'ఏ'కు గల దారిహక్కు అంతరించదు.

అనుభవించకుండుట వలన అంతరించుట.

47. ఒక సతత అనుభోగహక్కు, అవిచ్ఛిన్నముగా ఇరువది సంవత్సరముల కాలావధిపాటు అట్టి హక్కుగా అది బొత్తిగా అనుభవించబడకుండ ఉన్నపుడు, అంతరించును.

ఒక అసతత అనుభోగహక్కు, అది పైన తెలిపినంత కాలావధిపాటు అట్టి హక్కుగా అనుభవించకుండ ఉన్నపుడు, అంతరించును.

సతత అనుభోగహక్కు విషయములో అట్టి కాలావధిని, ఆ హక్కును అనుభవించుట అనుసేవి సొంతదారుచే ఆటంకపరచబడిన లేక సేవ్య సొంతదారుచే అసాధ్యము చేయబడిన దినము నుండి, మరియు అసతత అనుభోగహక్కు విషయములో, సేవ్య సొంతదారుగా ఏ వ్యక్తిచేనైనను అది కడపటిసారి అనుభవింపబడిన దినము నుండి గణించవలెను:

1877 సంవత్సరపు 3వ కేంద్ర చట్టము.

అయితే, అసతత అనుభోగహక్కు విషయములో, సేవ్య సొంతదారు, అట్టి అనుభోగహక్కును అట్టిపెట్టుకొను ఉద్దేశము తనకు కలదను ప్రఖ్యానమును అట్టి కాలావధిలోపల భారత రిజిస్ట్రేషను చట్టము, 1877[x] క్రింద రిజిస్టరు చేసినచో, ఆ రిజిస్ట్రేషను తేదీ నుండి ఇరువది సంవత్సరముల కాలావధి గడచువరకు అది అంతరించదు.

ఏదేని అనుభోగహక్కు ఒక నిశ్చిత స్థలములో, లేక నిశ్చిత సమయము నందు లేక నిశ్చిత గంటల మధ్య లేక ఒక నిశ్చిత ప్రయోజనము కొరకు మాత్రమే శాసనరీత్యా అనుభవించదగినదైనయెడల, సదరు కాలావధిలో దానిని వేరొక స్థలములో లేక వేరొక

---

x ఇప్పుడు భారతరిజిస్ట్రేషను చట్టము, 1908 (1908లోని 16వ చట్టము) చూడుము.

సమయమున లేక వేరు గంటల మధ్య లేక వేరు ప్రయోజనము కొరకు అనుభవించుట వలన ఈ పరిచ్ఛేదము క్రింద అది అంతరించుట నివారింపబడదు.

సదరు కాలావధిలో, అనుసేవిసంపత్తి ఎవరి స్వాధీనములోను లేకుండుట, లేక అనుభోగహక్కు అనుభవింపబడజాలకుండుట, లేక దాని అనుబంధ హక్కు అనుభవింప బడియుండుట, లేక సేవ్య సొంతదారుకు అది ఉన్నదని తెలియకుండుట, లేక అనుభవించుటకు తనకు హక్కు గలదని తెలియకుండనే అతడు దానిని అనుభవించి యుండుటవలన ఈ పరిచ్ఛేదము క్రింద అది అంతరించుట నివారింపబడదు.

ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని అనుభోగహక్కు ఈ క్రింది సందర్భములలో అనగా-

(ఏ) అనుభవింపబడకుండయుండుట సేవ్య మరియు అనుసేవి సొంతదారుల మధ్యగల కాంట్రాక్టు ననుసరించి జరిగినయెడల,

(బీ) సేవ్యసంపత్తి సహ-స్వామ్యములో ఉన్నదై తోటి-సొంతదారులలో ఒకరు అనుభోగహక్కును సదరు కాలావధిలో అనుభవించినయెడల; లేక

(సీ) అనుభోగహక్కు ఆవశ్యక అనుభోగహక్కు అయినయెడల-

అంతరించదు.

ఒకే సంపత్తి యొక్క మేలుకొరకు అనేక సంపత్తులు వరుసగా దారిహక్కులకు లోబడియుండి, ఆ దారులు సతతమైనవైన యెడల అట్టి హక్కులను, ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల కొరకు ఒకే అనుభోగహక్కుగా భావించవలెను.

ఉదాహరణము.

'ఏ' తన ఇంటికి అనుబద్ధముగా, ప్రధాన రోడ్డు నుండి 'ఎక్స్' మరియు 'జడ్' సంపత్తులమీదుగా వాటి మధ్యగల 'వై' సంపత్తిమీదుగా దారిహక్కులు కలిగి యున్నాడు. 'ఏ' ఇరువది సంవత్సరములు గడవక ముందు 'ఎక్స్'పై దారిహక్కును వినియోగించును. 'వై' మరియు 'జడ్'పై అతనికి గల దారిహక్కులు అంతరించవు.

48. ఒక అనుభోగహక్కు అంతరించినపుడు, దాని అనుబంధహక్కులు కూడ (ఏవైన ఉన్నచో) అంతరించును. అనుబంధ హక్కులు అంతరించుట.

ఉదాహరణము.

'బీ'కి చెందిన బావినుండి నీరు తోడుకొనుటకు 'ఏ'కు అనుభోగహక్కు కలదు. దానికి అనుబంధముగా, బావినుండి రాకపోకలకై అతనికి 'బీ'కి చెందిన భూమి మీదుగా దారిహక్కు కలదు. నీరు తోడుకొనుటకుగల అనుభోగహక్కు 47వ పరిచ్ఛేదము క్రింద అంతరించినది. దారిహక్కు కూడ అంతరించును.

49. ఒక అనుభోగహక్కు, సేవ్య సొంతదారుకు, అనుసేవి సంపత్తిలో పరిమిత హితముతో దాని స్వాధీనమునకు హక్కు కలిగినపుడుగాని అనుసేవి సొంతదారుకు, సేవ్య సంపత్తిలో పరిమిత హితముతో దాని స్వాధీనమునకు హక్కు కలిగినపుడుగాని తాత్కాలికముగా నిలిచిపోవును. అనుభోగహక్కు తాత్కాలికముగా నిలిచిపోవుట.

50. అనుభోగహక్కును కొనసాగించవలెనని కోరుటకు అనుసేవి సొంతదారుకు ఎట్టి హక్కు ఉండదు; మరియు 26వ పరిచ్ఛేదపు నిబంధనలు ఉన్నప్పటికిని, అనుభోగ హక్కు అంతరించిన లేక తాత్కాలికముగా నిలిచిపోయిన పరిణామముగా అనుసేవి సంపత్తికి కలిగిన చెరుపునకుగాను, అనుసేవిసంపత్తిని అనుచితమైన వ్యయములేకుండ అట్టి చెరుపు జరుగుట నుండి రక్షించుకొనుటకు అతనికి వీలు కల్పించునట్లు కొనసాగింపును కోరుటకు అనుసేవి సొంతదారుకు హక్కు ఉండదు.

నోటీసును సేవ్య సొంతదారు అనుసేవి సొంతదారుకు ఇచ్చియుండనచో, నష్టపరిహారమునక్కై అనుసేవి సొంతదారుకు హక్కు ఉండదు.

అంతరించినందున లేక తాత్కాలికముగా నిలిచిపోయినందువలన కలిగిన చెరుపుకుగాను నష్ట పరిహారము.

అట్టి నోటీసు ఈయబడనియెడల, అట్లు అంతరించిన లేక నిలిచిపోయిన పరిణామముగా అనుసేవిసంపత్తికి కలిగిన చెరుపునకుగాను నష్టపరిహారమునక్కై అనుసేవి సొంతదారుకు హక్కు ఉండును.

ఉదాహరణము.

'ఏ' ఒక అనుభోగహక్కును వినియోగించుచు 'బీ'కి చెందిన జలధారలోని నీటిని తన కాలువకు మళ్లించును. ఆ మళ్లింపు చాల సంవత్సరముల వరకు కొనసాగును. ఆ కాలములో జలధార గర్భతలము కొంతవరకు పూడిపోవును. ఆ తరువాత 'ఏ' తన అనుభోగహక్కును త్యజించి ఆ జలధారను దాని పూర్వ మార్గమునకు తెచ్చును. దాని పరిణామముగా 'బీ'కి చెందిన భూమి జలమయమ్మైనది. అట్లు జలమయమగుటవలన కలిగిన చెరుపునక్కై నష్టపరిహారము కొరకు 'ఏ', 'బీ' పై దావావేయును. అనుభోగ హక్కును త్యజించుకొను తన ఉద్దేశమును తెలుపుచు 'ఏ' 'బీ'కి ఒక మాసపు నోటీసు ఇచ్చినాడనియు అనుచితమ్మైన వ్యయము లేకుండ ఆ చెరుపును నివారించుటక్కై 'బీ'కి వీలు కల్పించుటకు గాను అట్టి నోటీసు సరిపోవునదిగా ఉండెననియు రుజువు చేయబడినది. దావాను కొట్టివేయువలెను.

అనుభోగహక్కు పునరుద్ధరణ.

51. 45వ పరిచ్ఛేదము క్రింద అంతరించిన అనుభోగహక్కు—

(ఏ) నాశమ్మైన సంపత్తి ఇరువది సంవత్సరములు గడవక మునుపు, ఒండ్రు మెరకవేసి పూర్వస్థితికి వచ్చినపుడు;

(బీ) నాశమ్మైన సంపత్తి అనుసేవి భవనమ్మైయుండి ఇరువది సంవత్సరములు గడవక మునుపు అదే స్థలములో అట్టి భవనము పునర్నిర్మింపబడినపుడు; మరియు

(సీ) నాశమ్మైన సంపత్తి సేవ్య భవనమ్మైయుండి, ఇరువది సంవత్సరములు గడవక మునుపు అదే స్థలములో అట్టి భవనము అనుసేవిసంపత్తిపై అధికతర భారము మోపబడకుండునట్లుగ పునర్నిర్మింపబడినపుడు

పునరుద్ధరింపబడును.

46వ పరిచ్ఛేదము క్రింద అంతరించిన అనుభోగహక్కు, ఏ అనుదానము లేక అనురిక్థము ద్వారా స్వామిత్వ ఏకత్వము ఏర్పడినదో ఆ అనుదానము లేక అనురిక్థము సమర్థ న్యాయస్థానపు డిక్రీ ద్వారా తోసిపుచ్చబడినపుడు పునరుద్ధరింపబడును. అదే పరిచ్ఛేదము క్రింద అంతరించిన ఆవశ్యక అనుభోగహక్కు, మరేదైన కారణమువలన స్వామిత్వ ఏకత్వము అంతమ్మైనపుడు, పునరుద్ధరింపబడును.

తాత్కాలికముగా నిలిచిపోయిన ఏదేని అనుభోగహక్కు, 47వ పరిచ్ఛేదము క్రింద ఆ హక్కు అంతరించుటకు పూర్వము అట్టి తాత్కాలిక నిలిపివేతకు గల కారణము తొలగింపబడినచో పునరుద్ధరింపబడును.

ఉదాహరణము.

'వై' అను పొలమునకు సంపూర్ణ సొంతదారుగా 'ఏ', 'బీ'కి చెందిన 'జడ్' అను పొలము మీదుగా దారిహక్కు కలిగియున్నాడు. 'జడ్'ను 'బీ' నుండి 'ఏ' ఇరువది సంవత్సరముల వరకు కౌలుకు తీసికొనును. 'ఏ' 'జడ్' యొక్క కౌలు దారుగా ఉండునంత కాలము అనుభోగహక్కు తాత్కాలికముగా నిలిచిపోవును. కాని ఆ కౌలును 'ఏ' 'సీ'కి హస్తాంతరణము చేసినపుడు లేక 'బీ'కి అభ్యర్పించినపుడు ఆ దారిహక్కు పునరుద్ధరింపబడును.

## అధ్యాయము 6.

## లైసెన్సులు.

52. ఒక వ్యక్తి మరొక వ్యక్తికి, లేక నిశ్చిత సంఖ్యాకులైన ఇతర వ్యక్తులకు ఏ హక్కును అనుదానము చేయుటవలన ఆ అనుదాన కర్త యొక్క స్థిరాస్తిలో లేక దానిపైన దేనిని అట్టి హక్కు లేకుండ చేసినచో శాసనవిరుద్ధమైనదగునో అట్టి దేనినైనను చేయుట లేక చేయుటను కొనసాగించుట శాసనవిరుద్ధము కాకుండునో అట్టి హక్కును అనుదానము చేసియుండి అది, అనుభోగహక్కు లేదా ఆస్తిలో హితము కానిదైనయెడల, ఆ హక్కు లైసెన్సు అనబడును. "లైసెన్సు" నిర్వచనము.

53. ఏ వ్యక్తియైనను లైసెన్సుకు లోనయ్యెడి ఆస్తిలో తనకుగల హితమును ఏ పరిస్థితులలో, ఎంతమేరకు అనుదానము చేయవచ్చునో ఆ పరిస్థితులలోను, అంత మేరకును లైసెన్సును అనుదానము చేయవచ్చును. ఎవరు లైసెన్సును అనుదానము చేయవచ్చును.

54. లైసెన్సు అనుదానము అభివ్యక్తమైనది కావచ్చును లేక అనుదానకర్త నడవడినిబట్టి గర్భితమైనది కావచ్చును. ఒక అనుభోగహక్కును ఏర్పరచునట్లు తాత్పర్యమిచ్చునదైనను ఆ ప్రయోజనము కొరకు ప్రభావరహితమైనట్టి కరారు ఒక లైసెన్సును ఏర్పరచవచ్చును. అనుదానము అభివ్యక్తమైనది లేక గర్భితమైనది కావచ్చును.

55. ఏదైన హితమును అనుభవించుటకు లేక ఏదైన హక్కును వినియోగించుటకు ఆవశ్యకమైన అన్ని లైసెన్సులు అట్టి హితము లేక హక్కు ఏర్పాటులో గర్భితమైయుండును. అట్టి లైసెన్సులు అనుబంధ లైసెన్సులు అనబడును. శాసనము ద్వారా అనుబద్ధమైన అనుబంధ లైసెన్సులు.

### ఉదాహరణము.

'ఏ' తన భూమిపై పెరుగు చెట్లను 'బీ'కి విక్రయించును. ఆ భూమిపైకి పోయి చెట్లను తీసికొనిపోవుటకు 'బీ'కి హక్కు ఉండును.

56. వేరు ఉద్దేశము అభివ్యక్తపరచబడియుండిననే తప్ప, లేక ఆవశ్యకముగా గర్భితమైయుండిననే తప్ప, సార్వజనిక మనోరంజన స్థలమునందు హాజరగుటకు ఈయబడిన లైసెన్సు, లైసెన్సుదారుచే అంతరణ చేయబడవచ్చును; కాని, పైన చెప్పబడినట్లు తప్ప లైసెన్సును, లైసెన్సుదారు అంతరణ చేయుటకు లేక అతని సేవకులు లేక ఏజెంట్లు వినియోగించుటకు వీలులేదు. లైసెన్సును ఎప్పుడు అంతరణ చేయవచ్చును.

### ఉదాహరణములు.

(ఏ) 'బీ' తన ఇష్టమువచ్చినపుడెల్లను 'ఏ'కు చెందిన పొలములోనుండి నడచి వెళ్ళు హక్కును 'ఏ' 'బీ'కి అనుదానము చేయును. ఆ హక్కు 'బీ'కి చెందిన ఏ స్థిరాస్తికిగాని అనుబద్ధము చేయబడలేదు. ఆ హక్కును అంతరణ చేయుటకు వీలులేదు.

(బీ) ప్రభుత్వ భూమిపై తాత్కాలికమైన ధాన్యపు శాలలను నిర్మించుటకును, ఉపయోగించుటకును 'బీ'కి ప్రభుత్వము లైసెన్సును అనుదానము చేయును. తద్విరుద్ధముగా అభివ్యక్త నిబంధనలేనిచో 'బీ' యొక్క సేవకులు శాలలను నిర్మించుటకై ఆ భూమిపై ప్రవేశించి వాటిని నిర్మించవచ్చును. వాటి యందు ధాన్యము నిలువ ఉంచవచ్చును. వాటిలో నుండి ధాన్యమును తొలగించవచ్చును.

లోపములను వెల్లడిచేయుట అనుదానకర్త కర్తవ్యము.

57. లైసెన్సు అనుదానకర్త తనకు తెలిసియున్నట్టిదియు, లైసెన్సుదారుకు తెలియనట్టిదియు, లైసెన్సుదారు శరీరమునకు గాని ఆస్తికి గాని వినాశ: అపాయకరము కాగలట్టిదియు అయిన, లైసెన్సుకులోనైన ఆస్తిలోని ఏదేని లోపమును లైసెన్సుదారుకు వెల్లడిచేయుటకు బద్ధుడైయుండును.

ఆస్తిని భద్రత లేనిదిగా చేయకుండుట అనుదానకర్త కర్తవ్యము.

58. లైసెన్సుకు లోనైన ఆస్తిని, లైసెన్సుదారు శరీరమునకు గాని ఆస్తికి గాని అపాయకరమైనదిగా చేయగల ఏ పనిని గాని చేయకుండుటకు లైసెన్సు అనుదానకర్త బద్ధుడైయుండును.

అనుదానకర్త యొక్క అంతరణ స్వీకర్త లైసెన్సుకు బద్ధుడుకాకుండుట.

59. లైసెన్సు అనుదానకర్త దానికి లోనైన ఆస్తిని అంతరణ చేసినపుడు, అంతరణస్వీకర్త అట్టి అంతరణస్వీకర్తగా ఆ లైసెన్సుకు బద్ధుడుకాడు.

లైసెన్సును ఎప్పుడు ప్రతిసంహరించుకొనవచ్చును.

60. లైసెన్సును, దాని అనుదానకర్త—

(ఏ) అది ఆస్తి అంతరణతో జోడింపబడి అట్టి అంతరణ అమలులోనున్ననే తప్ప;

(బీ) లైసెన్సుదారు, ఆ లైసెన్సునుబట్టి వ్యవహరించుచు శాశ్వత స్వభావము గల ఒక పనిని నిర్వహించుటయు, అట్టి నిర్వహణలో ఖర్చుకు గురియగుటయు జరిగిననే తప్ప—

ప్రతిసంహరించుకొనవచ్చును.

ప్రతిసంహరణ అభివ్యక్తమైనది లేక గర్భితమైనది కావచ్చును.

61. లైసెన్సు యొక్క ప్రతిసంహరణ అభివ్యక్తమైనది లేక గర్భితమైనది కావచ్చును.

<u>ఉదాహరణము.</u>

(ఏ) ఒక పొలముయొక్క సొంతదారు అయిన 'ఏ' ఆ పొలము గుండా బాటను ఉపయోగించుటకు 'బీ'కి లైసెన్సు అనుదానము చేయును. ఆ లైసెన్సును ప్రతిసంహరించుకొను ఉద్దేశముతో 'ఏ' బాటకు అడ్డముగా ఉన్న గేటుకు తాళము వేయును. లైసెన్సు ప్రతిసంహరింపబడినది.

(బీ) ఒక పొలము సొంతదారైన 'ఏ' ఆ పొలములో గడ్డివామి వేసికొనుటకు 'బీ'కి లైసెన్సును అనుదానము చేయును. 'ఏ' ఆ పొలమును 'సీ'కి కౌలుకు ఇచ్చును లేక విక్రయించును. లైసెన్సు ప్రతిసంహరింపబడినది.

లైసెన్సు ఎప్పుడు ప్రతిసంహరింపబడినట్లు భావింపబడును.

62. లైసెన్సు ఈ క్రింది సందర్భములలో, అనగా—

(ఏ) దాని అనుదానమునకు పూర్వపుదైన కారణమువలన లైసెన్సుకు లోనైన ఆస్తిలో హితము ఏదియు అనుదానకర్తకు లేకుండ పోయినపుడు;

(బీ) లైసెన్సుదారు దానిని అభివ్యక్తముగ గాని గర్భితముగ గాని అనుదానకర్తకు, లేక అతని ప్రతినిధికి నిర్మోచనము చేసినపుడు;

(సీ) అది ఒక పరిమిత కాలావధి వరకు అనుదానము చేయబడి ఆ కాలావధి ముగిసినయెడల లేక ఒక నిర్దిష్ట కార్యమును నిర్వర్తించిన మీదట, లేక నిర్వర్తించని పక్షములో అది ప్రభావశూన్యమగునను షరతుపై అర్జింపబడి ఆ షరతు నెరవేరినయెడల;

(డీ) లైసెన్సుకు లోనైన ఆస్తి నాశమైనయెడల, లేక లైసెన్సుదారు తన హక్కును ఇక ఎంత మాత్రము వినియోగించుకొనుటకు వీలులేనట్లుగా ఒక మహత్తర శక్తివలన శాశ్వతముగా మార్పుచెందినయెడల;

(ఈ) లైసెన్సుకు లోనైన ఆస్తియొక్క సంపూర్ణ స్వామ్యమునకు లైసెన్సుదారు హక్కుదారైన యెడల;

(ఎఫ్) లైసెన్సు, ఒక నిర్దిష్ట ప్రయోజనము కొరకు అనుదానము చేయబడి యుండి ఆ ప్రయోజనము పూర్తి అయినయెడల, లేక త్యజింపబడినయెడల, లేక ఆచరణ సాధ్యముకానిదైపోయిన యెడల;

(జీ) లైసెన్సు, లైసెన్సుదారుకు ఒక ప్రత్యేక పదవి, ఉద్యోగము, లేక హోదా కలిగియున్నందున అనుదానము చేయబడియుండి అట్టి పదవి, ఉద్యోగము, లేక హోదా లేకుండ పోయినయెడల;

(హెచ్) లైసెన్సు అవిచ్ఛిన్నముగా ఇరువది సంవత్సరముల కాలావధిపాటు అట్టి లైసెన్సుగా తొత్తిగా ఉపయోగింపబడకుండయుండి అట్లు ఉపయోగింపబడకుండుట అనుదానకర్తకు, లైసెన్సుదారుకు మధ్య గల కాంట్రాక్టు ననుసరించి జరిగినది కానియెడల;

(ఐ) అనుబంధ లైసెన్సు విషయములో, అది దేనికి అనుబంధముగా ఉన్నదో ఆ హితము లేక హక్కు లేకుండ పోయినపుడు—

ప్రతిసంహరింపబడినట్లు భావింపబడవలెను.

63. లైసెన్సు ప్రతిసంహరింపబడినయెడల, దానికి లోనైన ఆస్తినుండి తొలగి పోవుటకును, అనుమతి పొందిన మీదట అట్టి ఆస్తిపై తాను ఉంచిన ఏవైన వస్తువులను తొలగించుటకును యుక్తమైన గడువుకు లైసెన్సుదారుకు హక్కు ఉండును. ప్రతిసంహరణ జరిగిన మీదట లైసెన్సుదారు హక్కులు.

64. లైసెన్సు సప్రతిఫలముగా అనుదానము చేయబడియుండి లైసెన్సుదారు తాను కాంట్రాక్టు ద్వారా పొందిన హక్కును, లైసెన్సు క్రింద పూర్తిగా అనుభవించక ముందే తన తప్పిదమేదియు లేకుండనే అనుదానకర్తచే తొలగింపబడినయెడల, అనుదాన కర్తనుండి నష్టపరిహారము రాబట్టుకొనుటకు అతనికి హక్కు ఉండును. తొలగింపబడిన మీదట లైసెన్సుదారు హక్కులు.